
బుధవారం 30, జూలై 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

కొత్త అధ్యాయానికి నాంది
థర్మన్‌తో భేటీపై
సీఎం చంద్రబాబు వ్యాఖ్య
5

జురాంగ్.. ఓ అద్భుతం!
సింగపూర్ ఎనర్జీ, కెమికల్ హబ్‌పై
సీఎం చంద్రబాబు
5

## అభివృద్ధికి ముఖ ద్వారం..

# ఏపీ సముద్ర తీరం!



## అభివృద్ధికి కొత్త బాటలు

- సింగపూర్‌తో భాగస్వామ్యం కొత్త అధ్యాయమే 2
- దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంతో సమావేశమైన చంద్రబాబు
- మాజీ ప్రధాని లీ సైన్‌తోనూ ముఖ్యమంత్రి భేటీ
- ఏపీ- సింగపూర్ మధ్య భాగస్వామ్యంపై ఇరువురితో చర్చ






- పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు
- పుష్కలమైన అవకాశాలను వచ్చి వినియోగించుకోండి 2
- సింగపూర్ సీఈఓలతో భేటీలో సీఎం చంద్రబాబు పిలుపు

## కృత్రిమ మేధపై సమష్టి కృషి




- ఏపీలో ఏఐ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
- 'ఏఐ సింగపూర్' సంస్థను ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 3
- ఎంఆర్‌వో కేంద్రాల ఏర్పాటుపై ఎస్ఐఏ ఇంజినీరింగ్ ప్రతినిధితోనూ భేటీ
- రాష్ట్రంలో విమానయాన రంగంలో అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి

## గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ

- కెప్పెల్, జీఐసీ, విల్మార్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ 3
- రాష్ట్రంలో అవకాశాలు వివరించి.., భాగస్వామ్యానికి ఆహ్వానం

## నాల్గవరోజూ బిజీ బిజీ

- సింగపూర్ పర్యటనలో చంద్రబాబు ఉత్సాహం
- వేకువనుంచే పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- ప్రభుత్వ ప్రతినిధులతోనూ కొనసాగిస్తోన్న చర్చలు 5
- బ్రాండ్ ఏపీ, పెట్టుబడుల ఆకర్షణపైనే సీఎం దృష్టి
- సింగపూర్ మోడల్స్‌పై సీఎం బృందం లోతైన అధ్యయనం

## మీ సంకల్పంలో మేముసైతం..!

- ఏపీ, అమరావతి అభివృద్ధిలో భాగస్వాములవుతామన్న సింగపూర్
- మానవ వనరుల మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన
- చంద్రబాబు పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్ష 4
- 2019 తర్వాత ఏపీ ప్రభుత్వంనుంచి సహకారం ఆగిందని వ్యాఖ్య
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్ సహకారం వెలకట్టలేనిది..
- టాన్సీకి ధన్యవాదాలు తెలిపిన ట్వీట్‌లో సీఎం చంద్రబాబు

## డేటా సెంటర్లకు ఏపీ అనుకూలం

- అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి
- పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

3

## లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం

4

- జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శించిన సీఎం చంద్రబాబు



ఆసియా మార్కెట్‌కు.. 6

## ఏపీ వ్యూహాత్మక గమ్యస్థానం

- ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి
- పరిశ్రమదారులకు మరిన్ని వెసులుబాట్లు కల్పించేందుకు సిద్ధం
- నాలెడ్జి బేస్డ్ ఎకానమీ కోసం గ్లోబల్ సంస్థలతో కలసి పనిచేస్తాం
- బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

## ఏపీలో క్రియేటర్ అకాడమీ



- ఏర్పాటుకు రెండు సంస్థలతో అవగాహన ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ 5



## కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు కలసి పనిచేద్దాం

- క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి లోకేష్ 7




- పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు
- పుష్కలమైన అవకాశాలను వచ్చి వినియోగించుకోండి
- సింగపూర్ సీఈఓలతో భేటీలో సీఎం చంద్రబాబు పిలుపు

## అభివృద్ధికి ముఖ ద్వారం..

# ఏపీ సముద్ర తీరం!



సింగపూర్ పర్యటనలో భాగంగా 3వ రోజు మంగళవారం వివిధ కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు.

సింగపూర్ (చైతన్య రథం): సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సీఈఓలతో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ... రాష్ట్రంలో సుదీర్ఘ తీరప్రాంతం ఏపీకి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా.. తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఈమేరకు పక్కా ప్రణాళికలున్నాయని వివరించారు. రాష్ట్రంలో 1053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం వెంబడి 6 ఆపరేటింగ్ పోర్టులున్నాయని... మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని వెల్లడించారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడంతోపాటు డ్రై పోర్టు నిర్మాణంవంటి వాటిపై ఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్దపీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దఎత్తున అవకాశాలున్నాయని చంద్రబాబు వివరించారు.


### తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం

రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఒక అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్రాభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణానికీ ఏపీలో అనుకూల పరిస్థితులున్నాయని స్పష్టం చేశారు. దీని ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరగడానికి ఉపయోగ పడుతుందని చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ప్రణాళికతో వస్తే... అన్ని రకాలుగా సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. శ్రీ సిటీకి దగ్గరలోనే 5 పోర్టులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సీఈఓల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. తీరప్రాంతంలో పెట్టుబడులకు ఇది సరైన సమయమని... ప్రభుత్వ పాలసీలు పరిశీలించాలని.. ప్రోత్సాహకాలు ఇస్తామని చంద్రబాబు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ఏపీలో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడిదారులకు సహకరిస్తామని.. వారి పెట్టుబడికి ఎలాంటి నష్టం ఉండదని సీఎం భరోసా ఇచ్చారు. పాపులేషన్ ఇన్ ఇండియా, బిజినెస్ ఇన్ ఇండియా, గ్రోన్ ఇన్ ఇండియా అనే విషయాన్ని గుర్తించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పరిశ్రమల ప్రతినిధులతో నిత్యం అందుబాటులో ఉంటారని...పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పూర్తిగా సహకరించేందుకు సదా సిద్ధంగా ఉంటారని సీఎం హామీ ఇచ్చారు. అనుమతులు ఆలస్యమయ్యే ప్రసక్తి ఉండదని.. ఆలస్యమైతే డీమ్డ్ టు బి విధానాన్నీ అమలు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కొత్త బాటలు

సింగపూర్ (చైతన్య రథం): సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఏపీ -సింగపూర్ ప్రభుత్వాలు కలిసి వివిధ రంగాల్లో పనిచేసే అంశంపై చర్చలు జరిపారు.

ఈ పర్యటన.. ఏపీలోని వివిధ రంగాల్లో సింగపూర్‌తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టయ్యిందని దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమీకండక్టర్లు, అమరావతి అభివృద్ధి, అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి లోతైన చర్చలు జరిపారు. ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. భారత్ -సింగపూర్‌ల మధ్య సంబంధాలు మరింత బలోపేతమయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు. భేటీకి హాజరైన మంత్రులు నారా లోకేష్, పి నారాయణ, టీజీ భరత్‌లు.

- సింగపూర్‌తో భాగస్వామ్యం కొత్త అధ్యాయమే
- దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంతో సమావేశమైన చంద్రబాబు
- మాజీ ప్రధాని లీ సైన్‌తోనూ ముఖ్యమంత్రి భేటీ
- ఏపీ- సింగపూర్ మధ్య భాగస్వామ్యంపై ఇరువురితో చర్చ



ఏపీకి సింగపూర్ సహకారం, అభివృద్ధిలో భాగస్వామ్యంపై సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌తో చర్చిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ తదితరులు.

# కృత్రిమ మేధపై సమష్టి కృషి

- ఏపీలో ఏఐ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
- 'ఏఐ సింగపూర్' సంస్థను ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎంఆర్‌వో కేంద్రాల ఏర్పాటుపై ఎస్‌ఐఏ ఇంజినీరింగ్ ప్రతినిధితోనూ భేటీ
- రాష్ట్రంలో విమానయాన రంగంలో అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి



ఏపీని ఏఐ హబ్‌గా అభివృద్ధి చేయడానికి సహకరించాలంటూ ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమైన సీఎం చంద్రబాబు నాయుడు.



ఏపీలో పోర్టుల మెయింటెనెన్స్ రిపేర్ ఆపరేషన్ (ఎంఆర్‌వో) కేంద్రం ఏర్పాటుపై ఎస్‌ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తో చర్చిస్తోన్న సీఎం చంద్రబాబు నాయుడు.

సింగపూర్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న దృఢనిశ్చయంతోవున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటనలో భాగంగా 3వరోజు మంగళవారం ఏఐ సింగపూర్‌సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన,ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామిగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం కోరారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌరసేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్‌టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతమున్న అవకాశాలపైనా చంద్రబాబు– కంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

### ఎం.ఆర్.వో కేంద్రం ఏర్పాటుపై చర్చలు

ఎస్‌ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు.రాష్ట్రంలోఎయిర్‌పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు ముఖ్యమంత్రి వివరించారు.ఎంఆర్‌ఓ విధానంద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూలపాలసీల గురించీ వివరించారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్‌ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమకంపెనీ ప్రతినిధులను పంపిస్తామని ముఖ్యమంత్రికి హామీఇచ్చారు. ఎస్‌ఐఏ ఇంజినీరింగ్‌వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచస్థాయి ఎంఆర్‌ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటుచేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# గ్రోత్ ఇంజన్‌గా విశాఖ

- కెప్పెల్, జీఐసీ, విల్మార్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ
- రాష్ట్రంలో అవకాశాలు వివరించి.., భాగస్వామ్యానికి ఆహ్వానం




సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబునాయుడు.

సింగపూర్ (చైతన్య రథం): నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయస్థాయి గుర్తింపుపొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు.సింగపూర్‌లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజకంపెనీలతో భేటీ అయ్యారు.అమరావతి నగరఅభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

### జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలువంటి రంగాలలో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఆపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.


గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ.

### ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి

విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌వంటి రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

# డేటా సెంటర్లకు ఏపీ అనుకూలం

- అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి
- పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

సింగపూర్(చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్‌లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆదేశ పారిశ్రామిక వేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరినాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతోపాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతోపాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్‌టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.


సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలతో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు.

చైతన్యరథం

# మీ సంకల్పంలో మేముసైతం..!

- ఏపీ, అమరావతి అభివృద్ధిలో భాగస్వాములవుతామన్న సింగపూర్
- మానవ వనరుల మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన
- చంద్రబాబు పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్ష
- 2019 తర్వాత ఏపీ ప్రభుత్వం నుంచి సహకారం ఆగిందని వ్యాఖ్య
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్ సహకారం వెలకట్టలేనిది..
- టాన్సీకి ధన్యవాదాలు తెలిపిన ట్వీట్‌లో సీఎం చంద్రబాబు

సింగపూర్ (చైతన్య రథం): సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉన్న సమయంలోనే ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్‌లో ట్వీట్ చేసిన ఆయన.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనంలాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు.

భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్‌లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కోన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్‌ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతోపాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్‌లో పేర్కోన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్‌లో పేర్కోన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతోపాటు ప్రపంచబ్యాంకులాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్‌లో పేర్కోన్నారు.

### ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్‌కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్‌తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కోన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకంనుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు.

ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాలవల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం పేర్కొన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజాతీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామని, స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నార. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్‌లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం

## జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శించిన సీఎం చంద్రబాబు



జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్‌ను మంత్రుల బృందంతో కలిసి పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.

సింగపూర్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక- లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోర్టుల అనుసంధానంతోపాటు, పోర్టులకు సమీపానే ప్రపంచశ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని సీఎం వెల్లడించారు. సింగపూర్‌లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్‌లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది.

సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. పెట్రో కెమికల్ ఐల్యాండ్ సందర్శనకు వచ్చిన సీఎం బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు. వ్యూహాత్మకంగా ఈ కేంద్రం ఎంత కీలకమైన సేవల్ని అందిస్తోందన్న అంశాలను సీఎంకు వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటుకు చేసిన ప్రణాళికలు, వివిధ యుటిలిటీ మోడల్స్‌తోపాటు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రికి చూపించారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు. మొత్తం 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగామార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో పెట్రో కెమికల్ హబ్‌ను ఏర్పాటు చేసినట్టు జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ అధికారులు వివరించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మించినట్టు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌తోపాటు సమీకృత భద్రతా వ్యవస్థలనూ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మరోవైపు ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు కూడా గ్లోబల్ పార్టనర్‌లుగా కలసి రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రితో జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్‌ను మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు సందర్శించారు.





చైతన్యరథం

# నాల్గవరోజూ బిజీ బిజీ

- సింగపూర్ పర్యటనలో చంద్రబాబు ఉత్సాహం
- వేకువనుంచే పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- ప్రభుత్వ ప్రతినిధులతోనూ కొనసాగిస్తోన్న చర్చలు
- బ్రాండ్ ఏపీ, పెట్టుబడుల ఆకర్షణపైనే సీఎం దృష్టి
- సింగపూర్ మోడల్స్‌పై సీఎం బృందం లోతైన అధ్యయనం...

సింగపూర్ (చైతన్య రథం): ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, రాష్ట్రాభివృద్ధిలో అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం కోసం సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాల్గవ రోజు బుధవారం వివిధ సంస్థలు- సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించనున్నారు. ఉదయం 7:30కు క్యాపిటా లాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) సీఈవో సంజీవ్ దాస్‌గుప్తాతో రియల్ ఎస్టేట్, అర్బన్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ పార్క్‌లలో పెట్టుబడులపై చర్చిస్తారు. 8 గంటలకు మండాయ్ వైల్డ్‌లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్‌లేతో భేటీ కానున్నారు. ఎకో-టూరిజం, బయోడైవర్సిటీ పార్కుల అభివృద్ధి, వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేషన్ మోడల్స్‌పై చర్చిస్తారు. 8:30కి ఎస్ఎంబీసీ బ్యాంక్- ఇండియా డివిజన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, లిక్విడిటీ మోడల్స్‌పై చర్చిస్తారు. 9 గంటలకు టెమసెక్ కంపెనీ జాయింట్ హెడ్- పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్ దినేశ్ ఖన్నాతో భేటీ కానున్నారు. పబ్లిక్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఎడ్యుకేషన్-హెల్త్ ఫండింగ్‌పై సహకారాన్ని కోరనున్నారు. 10 గంటలకు సింగపూర్ విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. భారత్ -సింగపూర్ సంబంధాలు, తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం అంశాలు చర్చకు రానున్నాయి. ఉదయం 11 గంటలకు నేషనల్ సెక్యూరిటీ అండ్ హోం అఫైర్స్ మంత్రి కె షణ్ముగంతో విందు సమావేశం జరగనుంది. సెక్యూరిటీ కెపాసిటీ బిల్డింగ్, పోలీస్ ట్రైనింగ్, ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ అంశాలు చర్చకు వస్తాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు సెంబ్ క్రాప్ సీఓఓ చార్లెస్ కోతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. రెన్యూవబుల్ ఎనర్జీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్రాజెక్టులపై సహకారానికి సంబంధించి పలు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చార్లెస్ కో ముందుంచుతారు.



## కొత్త అధ్యాయానికి నాంది

### థర్మన్‌తో భేటీపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): సింగపూర్ రిపబ్లిక్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సమావేశం అనంతరం.. 'ఇది కొత్త అధ్యాయానికి నాంది' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. షణ్ముగరత్నంతో సాగిన సమావేశంపై సంతోషం వ్యక్తం చేస్తూ.. 'మీతో సమావేశం గొప్ప ఆనందాన్నిస్తోంది.

భారత్ -సింగపూర్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించడమే కాదు, కొత్త అధ్యాయానికి అడుగులేస్తోన్న భావన కలుగుతోంది. జ్ఞాన, ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, అమరావతి అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, పునరుత్పాదకశక్తి వంటి రంగాలలో పరస్పర సహకారంగా సాగిన సుదీర్ఘ చర్చ సంతృప్తినిస్తోంది' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## జురాంగ్.. ఓ అద్భుతం!

### సింగపూర్ ఎనర్జీ, కెమికల్ హబ్‌పై సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): సింగపూర్‌లోని ప్రధాన ఇంటిగ్రేటెడ్ పెట్రోకెమికల్ మరియు ఎనర్జీ హబ్ అయిన జురాంగ్ ద్వీపం ఓ అద్భుతమని సీఎం చంద్రబాబునాయుడు కితాబిచ్చారు. జురాంగ్ ద్వీప సందర్శన అనంతరం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. జురాంగ్ ద్వీపాన్ని సందర్శించాము. సముద్రంలో మునిగిన ద్వీపభాగాన్ని భూమిగా అభివృద్ధి చేసి చేపట్టిన నిర్మాణమిది. ఈ హబ్‌లోని కీలక సౌకర్యాలు, సమర్థవంతమైన పారిశ్రామిక ప్రణాళిక, భాగస్వామ్య యుటిలిటీస్ మోడల్, మౌలిక సదుపాయాలు, ఏర్పాటైన లాజిస్టిక్స్ విధానాన్ని అధ్యయనం చేశాం. కేంద్రీకృత వ్యర్థాల శుద్ధి, సమగ్ర భద్రతా వ్యవస్థలు, బలమైన స్థిరత్వ చర్యలువంటి అంశాలు అధ్యయనంలో భాగమయ్యాయి. కృష్ణపట్నం, కాకినాడ, మచిలీపట్నంలలో ప్రపంచస్థాయి పారిశ్రామిక కారిడార్‌లను అభివృద్ధి చేయడానికి ఇక్కడి ప్రణాళికల అధ్యయనం కీలకమైనదిగా భావిస్తున్నా' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



## ఏపీలో క్రియేటర్ అకాడమీ



- ఏర్పాటుకు రెండు సంస్థలతో అవగాహన ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

సింగపూర్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హెూటల్‌లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, US Inc. ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-APAC గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వ ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయుపై సంతకాలుచేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు అవసరమైన వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను గూగుల్ సంస్థ అందించనుండగా.. ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను టెజారాక్ట్ సంస్థ పర్యవేక్షిస్తుంది.

డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారు.



# ఆసియా మార్కెట్‌కు..
# ఏపీ వ్యూహాత్మక గమ్యస్థానం

- ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి
- పరిశ్రమదారులకు మరిన్ని వెసులుబాట్లుకల్పించేందుకు సిద్ధం
- నాలెడ్జి బేస్డ్ ఎకానమీ కోసం గ్లోబల్‌సంస్థలతో కలసి పనిచేస్తాం
- బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్



సింగపూర్ (చైతన్యరథం): భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా విస్తృత ఆసియా మార్కెట్‌ను యాక్సెస్ చేయాలని చూస్తున్న వ్యాపార సంస్థలకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన గమ్యస్థానంగా ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. "ఐటీ, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్స్, ఏఐ, ఫిన్‌టెక్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో శక్తివంతం చేయడం" అనే అంశంపై సింగపూర్ షాంగ్రీలా హెూటల్ లో ఏర్పాటుచేసిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఒక దార్శనిక రాష్ట్రం.. భవిష్యత్తు పట్ల స్పష్టమైన దార్శనికత కలిగి ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించడానికి, పౌరసేవలను మెరుగుపరచడానికి సాంకేతికత శక్తిని ఉపయోగించుకోవడంలో తాము నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. పరస్పరం అనుసంధానమైన నేటి ప్రపంచంలో సాంకేతికత కేవలం ఒక టూల్ మాత్రమే కాదు, విజయానికి ఒక ప్రాథమిక అవసరం అని మేము గుర్తించాం. ఈ రోజు భారత్ ఆధునిక సాంకేతిక విప్లవంలో పాలుపంచుకోవడమే గాక దానికి నాయకత్వం వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ భారతదేశ తూర్పు తీరంలో వ్యూహాత్మక స్థానంగా ఉంది. ప్రధాన నగరాలు, అంతర్జాతీయ మార్కెట్లకు అద్భుతమైన కనెక్టివిటీని కలిగి ఉంది. ఏపీలో 974 కి.మీల సువిశాల తీరప్రాంతం, ఓడరేవులు, విమానాశ్రయాలు, హైవేలు, రైల్వేల నెట్‌వర్క్‌తో అనుసంధానమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని వివరించారు.

### సులభతర విధానాలు, మరిన్ని వెసులుబాట్లు

ఆంధ్రప్రదేశ్ ఐటి, ఇంజనీరింగ్, తయారీరంగంలో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులను కలిగి ఉంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌కు అనుగుణంగా గ్రాడ్యుయేట్లను తయారుచేసే బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థ, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు, వృత్తి శిక్షణా సంస్థలు మావద్ద ఉన్నాయి. మారుతున్న పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమదారులను భాగస్వాములను చేస్తున్నాం.

పెట్టుబడులను ఆకర్షించేందుకు అధునాతన ఆవిష్కరణలు, స్థిరమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించే వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పారదర్శకత, జవాబుదారీతనం, వ్యాపార సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సులభతరమైన విధానాల కోసం మేం నిరంతరం కృషిచేస్తున్నాం. ఏపీలో వ్యాపారాభివృద్ధికి అవసరమైన మరిన్ని వెసులుబాట్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ఐటి హబ్‌గా మార్చడమే లక్ష్యం

చురుకైన ప్రభుత్వ విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, భవిష్యత్‌పై స్పష్టమైన దృక్పథంతో పాటు పలు ప్రత్యేకతలతో దూసుకుపోతున్న ప్రగతిశీల రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఏపీ ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్,ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్స్, ఏఐ, ఫిన్‌టెక్ రంగాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక మైన ప్రాంతం.ఐటి రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్,ఐటి సేవలు,బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ లలో పెట్టుబడులను ఆకర్షించి ఏపీని ఐటి హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ క్రమంలో మాప్రయత్నాలు విజయవంతమై టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలు ఏపీలో కార్యకలా పాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను అభి వృద్ధి చేయడంద్వారా ఆర్థిక వృద్ధితోపాటు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మేం కృషి చేస్తున్నాం. భారతదేశంలో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం గా ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. రాబోయే నాలుగేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో 150 బిలియన్ డాలర్ల పెట్టుబడులు లక్ష్యంగా ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0ను ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది కాలంగా ఈ రంగంలో మేం గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించాం. ఏపీలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తోపాటు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉంది. విడిభాగాల తయారీ నుండి అసెంబ్లింగ్, టెస్టింగ్ వరకు ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై మేం దృష్టిసారించాం. ఈ రంగంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఇన్నొవేషన్స్‌ను ప్రోత్సహిస్తున్నాం. స్థానిక కంపెనీలు గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్‌లో పాల్గొనేలా అవకాశాలు సృష్టిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### గ్లోబల్ కంపెనీలతో కలిసి పనిచేస్తాం


సెమీ కండక్టర్ల ప్రాధాన్యతను గుర్తించి ఆ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు నవీన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారుచేయడానికి చర్యలు చేపడుతున్నాం. ఇన్నొవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంస్కృతిని పెంపొందిస్తూ స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నాం. ప్రభుత్వ పాలనలో పౌరసేవలను మెరుగుపర్చడంతోపాటు పాటు పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి, కొత్త ఉత్పత్తులు, సేవల కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగస్తున్నాం. ఫైనాన్షియల్ సెక్టార్‌లో ఫిన్‌టెక్ కంపెనీలు అభివృద్ధి సాధించడానికి అవసరమైన అవకాశాలు కల్పిస్తున్నాం. నాలెడ్జి బేస్డ్ ఎకానమీని సాధించేందుకు గ్లోబల్ కంపెనీలతో కలసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సింగపూర్ హై కమిషనర్ శిల్పక్ అంబులే, ఏపీ ఐటిశాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎస్‌టి టెలీమీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లావత్, క్యాంటీర్ సిస్టమ్స్ ప్రెసిడెంట్, సీఈఓ ప్రభాకర్ పి.సెల్వం, అరియోన్ ప్రో సొల్యూషన్స్ సీఈఓ బాలకృష్ణ పంగం దినేష్, జిటిఎఫ్ఎన్ సీఈఓ సొప్నేందు మెహంతీ, వాటర్ లీప్ ఫౌండర్ సునిల్ విక్రమనాయకే, ఆంకోషాట్ సీఈఓ హ్యూరేన్ శివరాజ్, ఫాథమ్ ఎక్స్ సీఈఓ స్టీఫెన్ లిమ్, ఎస్ఎస్ జి చైర్మన్ సౌరవ్ భట్టాచార్య, తదితరులు పాల్గొన్నారు.

---

# ఏపీలో చిప్ డిజైనింగ్ సెంటర్

## - ఏర్పాటు చేయాలని గూగుల్ క్లౌడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్‌కు మంత్రి లోకేష్ వినతి




సింగపూర్ (చైతన్యరథం): వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సింగపూర్‌లో డ్రూ బ్రైన్స్‌తో భేటీ అయిన సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11న ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని యువతలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్ మరో ఎంఓయూ చేసుకుంది. విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేశాం. సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. గూగుల్ క్లౌడ్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సర్వర్ వినియోగదారుల్లో ప్రధానమైంది. చైనా/తైవాన్‌కు దూరంగా ఏపీలో తయారీని ప్రారంభించడానికి, ఏపీ ద్వారా సర్వర్ సప్లయ్ చైన్‌కు కనెక్ట్ చేసే అంశాన్ని పరిశీలించండి. గూగుల్ క్లౌడ్ లేదా సర్వర్ సరఫరాదారు దాని మరమ్మత్తు, నిర్వహణ సేవలకు గ్లోబల్ హబ్‌గా ఏపీని ఉపయోగించుకోవచ్చు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉన్నందున అటువంటి కార్యకలాపాలకు ఏపీ అనుకూలంగా ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

దీనిపై గూగుల్ క్లైడ్ డైరక్టర్ డ్రూ బ్రైన్స్ స్పందిస్తూ... ఇప్పటికే ఎంఓయులు చేసుకున్న ప్రాజెక్టులతోపాటు ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



# ఏపీలో ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ యూనిట్

- ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ వినతి
- సానుకూలంగా స్పందించిన మురాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ హిరోయికి నివా




సింగపూర్ (చైతన్యరథం): ఏపీలో మురాటా ఎలక్ట్రానిక్స్ అధునాతన ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని మురాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ హిరోయికి నివాకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.సింగపూర్‌లో హిరోయికి నివాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆమోదించిన ఎలక్ట్రానిక్స్ 4.0పాలసీలో పలు ప్రోత్సాహకాలను ప్రకటించామన్నారు. దీనిద్వారా ఏపీలో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్స్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. రాబోయే నాలుగేళ్లలో ఏపీ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారబోతోంది. 974 కి.మీ.ల సువిశాల తీరప్రాంతంతోపాటు ఎయిర్, పోర్టు కనెక్టివిటీ కలిగిన ఏపీలో ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. నాలుగు ప్రపంచస్థాయి ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు (ఈఎంసీ), బలమైన ఎస్ఇజెడ్ మద్దతు, తిరుపతిలో బలమైన ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ ఉనికి కలిగి ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. డిక్సన్, బ్లూస్టార్, డైకిన్, లాయిడ్స్, ఎల్‌జి వంటి సంస్థలు ఇప్పటికే తమ తయారీ యూనిట్లను నెలకొల్పాయి. ఈ క్రమంలోనే మురాటా ఎలక్ట్రానిక్స్ అధునాతన ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఏపీలో ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ ద్వారా ప్రత్యేక క్లస్టర్లలో సంబంధిత యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సాహకాలు అందజేస్తున్నాం. అడ్వాన్స్ డ్ ఏరోస్పేస్ పరికరాల తయారీకి మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మురాటా ఎలక్ట్రానిక్స్ ఎండి హిరోయికి నివా స్పందిస్తూ... జపాన్ లోని క్యోటోలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న తమ సంస్థ ఆసియా, యూరప్, అమెరికాలలో తయారీ, ఆర్ అండ్ డి సౌకర్యాలతో ప్రపంచవ్యాప్త ఉనికిని కలిగి ఉందన్నారు. బలమైన ఆవిష్కరణ సామర్థ్యాలకు పెట్టింది పేరైన మురాటా అడ్వాన్స్ డ్ మెటీరియల్స్ టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెడుతుంది. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని మురాటా ఎండీ తెలిపారు.

## కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు కలసి పనిచేద్దాం

### - క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి లోకేష్




సింగపూర్ (చైతన్యరథం): కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సింగపూర్‌లోని షాంగ్రీలా హోటల్‌లో అరుణ్ భాటియాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల్లో క్యారియర్ HVAC (హీటింగ్, వెంటిలేషన్,ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలుచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని కోరారు. దీనిద్వారా 25శాతం విద్యుత్ వినియోగం తగ్గి పరసర్పరం ప్రయోజనకరంగా ఉంటుంది. 2050కి జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడంలో ఇది మాకు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్‌తో రాబోయే వాణిజ్య, నివాస ప్రాజెక్టులలో లో-జిడబ్ల్యుపి (Global Warming Potential) రిఫ్రిజిరెంట్స్, ఎనర్జీ ఎఫిషియంట్ సిస్టమ్స్ ఏర్పాటులో సహకారం అందించండి. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయండి. విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందుతున్న టెక్ హబ్‌లలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ల స్థాపనలో ఏపీ ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు, ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలని మంత్రి లోకేష్‌కోరారు.దీనిపై క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భాటియా స్పందిస్తూ... క్యారియర్‌సంస్థ భారత్‌లో టాప్-3 HVAC ప్లేయర్లలో ఒకటిగా ఉందన్నారు.ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సహచర బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



## విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్

### - ఏర్పాటు చేయాలని ఎస్‌టీ టెలీ మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ రీతూ మెహ్లోవత్‌తో మంత్రి లోకేష్




సింగపూర్(చైతన్యరథం): విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని ఎస్‌టి టెలీమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్‌ను రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. (సింగపూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్‌టి టెలీమీడియా వ్యూహాత్మక పెట్టుబడి సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, డేటా సెంటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలలో ప్రపంచ వ్యాప్త పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది.) రీతూ మెహ్లోవత్‌తో సింగపూర్‌లో భేటీ అయిన సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ...భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్‌టి టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేశారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై రీతూ మెహ్లోవత్ స్పందిస్తూ... భారత్‌లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగావాట్ల క్రిటికల్ ఐటీ లోడ్‌తో 30 డేటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్‌లో తమ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగావాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ తెలిపారు.



# ఏపీని రెండో ఇల్లుగా భావిస్తున్నాం

- పెట్టుబడుల విస్తరణకు కట్టుబడి ఉన్నాం
- రాష్ట్రంలో ఎంతో సానుకూల వాతావరణం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు రెన్యూ పవర్ సీఈఓ కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ పిలుపుకు రెన్యూ పవర్ సీఈవో సుమంత్ సిన్హా స్పందించారు. ఒకసారి ఎంఓయూ చేసుకున్నాక సదరు సంస్థను తమ సొంతదిగా భావించి అన్ని విధాలా సహకరిస్తామని, అవసరమైన మౌలికవసతులు కల్పిస్తామన్న మంత్రి లోకేష్ ప్రకటనకు సానుకూలత వ్యక్తంచేస్తూ ఎక్స్‌లో సుమంత్ సిన్హా పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ సంస్థ కార్యకలాపాలకు ప్రోత్సాహకర వాతావరణం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో తమకు లభిస్తున్న మద్దతు, ప్రోత్సాహం మరువలేనివన్నారు. ఏపీని రెండో ఇల్లుగా భావించి పెట్టుబడుల విస్తరణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఇండస్ట్రీ, ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలకు ఆంధ్రప్రదేశ్ చక్కటి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. జీరో ఉద్గారాల సాధన దిశగా భారత ఇంధన రంగ పరివర్తన దిశగా ఇలాంటి విధానాలు ఎంతో కీలకమని ఎక్స్‌లో సుమంత్ సిన్హా పోస్ట్ చేశారు.

## మూడేళ్లు ఫసల్ బీమా
# డబ్బులు ఎగ్గొట్టిన జగన్



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో గత జగన్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద మూడేళ్లపాటు రైతులకు డబ్బులు ఇవ్వలేదని కంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం సకాలంలో నగదు చెల్లించిందన్నారు. ఫసల్ బీమా యోజన అమలుపై రాజస్థాన్ ఎంపీ హనుమాన్ బేనివాలా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి చౌహాన్ సమాధానమిచ్చారు. కొన్ని సార్లు రాష్ట్రాలు తమ వాటా ఇవ్వడం లేదని, మరి కొన్ని సార్లు ఆలస్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. అయినా, కేంద్రప్రభుత్వం వాటా ప్రకారం రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకున్నామన్నారు. జగన్ సర్కారు మూడేళ్లపాటు రైతులకు ఫసలీ బీమా యోజన డబ్బులు ఇవ్వకపోయినా.. కేంద్ర ప్రభుత్వం సకాలంలో అమలు చేసిందన్నారు. రాష్ట్రాలు సకాలంలో వారి వాటా ఇవ్వకుంటే.. 12 శాతం వడ్డీ కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## సింగపూర్‌లో నిర్మాణాలపై..
# మంత్రి నారాయణ అధ్యయనం



సింగపూర్ (చైతన్యరథం): అమరావతి నిర్మాణంలో పలు అంశాల్లో సింగపూర్ మోడల్‌ను అనుసరించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాజధాని మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వం అందించింది...దీంతో పాటు ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అంశాలపై మంత్రి నారాయణ సింగపూర్‌లో అధ్యయనం చేస్తున్నారు...సీఎం చంద్రబాబుతో పాటు సింగపూర్ వెళ్లిన మంత్రి నారాయణ....అక్కడి పలు ప్రాంతాలను సందర్శించారు. మంగళవారం ఉదయం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్‌ను మంత్రి నారాయణ సందర్శించారు. పుంగోల్ పాయింట్ కేవ్ సింగపూర్ లోని మొట్టమొదటి ఎకో టౌన్. సముద్ర తీరంలో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ మొబిలిటీ, కమ్యూనిటీ కేంద్రంగా నిర్మించిన భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ఇది. సుస్థిర పట్టణాభివృద్ధిలో నూతన విధానాలను పబ్లిక్ హౌసింగ్ కు అనుసంధానం చేయడానికి అవసరమైన వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో అమరావతి స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ అభివృద్ధికి, వాతావరణ అనుగుణమైన ఇళ్ల నిర్మాణాలు, స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అంశాలను మంత్రి నారాయణ అధ్యయనం చేశారు. పుంగోల్ పాయింట్ కేవ్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తెలుసుకున్న పలు అంశాలు అమరావతి నిర్మాణంలో ఉపయోగపడతాయని మంత్రి నారాయణ అన్నారు.

అనంతరం సింగపూర్‌లోని డెల్ టెక్నాలజీస్ కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు. అమరావతి స్మార్ట్ సిటీని బ్లూ – గ్రీన్ సిటీగా నిర్మించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ కూడా రూపకల్పన చేసి నిర్మాణాలు చేస్తుంది. అయితే అమరావతిలో నిర్మాణాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఇతర నగరాలతో పోటీపడేలా నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు మంత్రి నారాయణకు వివరించారు.

# సాక్షి కట్టుకథలు ఇక చెల్లవు వర్ధెల్లి మురళీ!

**- నాడు హైటెక్ సిటీ డెవలపర్స్**
**ఎల్అండ్‌టీ, మైండ్ స్పేస్‌పై నిందలు**
**- నేడు సింగపూర్ ప్రాజెక్టులపై కట్టుకథలు**
**అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి కుతంత్రం-26**

- 27.07.2025 ఆదివారం సాక్షి ఎడిట్ పేజీలో "రెండు కోహినూర్ కథలు" అనే శీర్షికతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనకు దురుద్దేశాలు ఆపాదిస్తూ సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి తన యజమాని దురాలోచనలకు అక్షర రూపం ఇచ్చారు.
- రాష్ట్రం అభివృద్ధి కాకూడదు..ప్రజలు పేదరికంలోనే మగ్గా లి..వారు ఓట్లు వేసే యంత్రాలుగానే ఉండాలనేది జగన్ ముఠా ఫిలాసఫీ. చంద్రబాబు పేదల్ని తమ సొంత కాళ్లపై నిలబెట్టి రాష్ట్రా న్ని అభివృద్ధి చేస్తే.. పేదలు తన చేతిలో కీలుబొమ్మలుగా ఉండరని జగన్‌కు భయం. ప్రజలు చైతన్యవంతులు అయితే రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకోలేమని జగన్ బాబా 40 దొంగలు బెదిరి పోతున్నారు.
- అందుకే నాడు జగన్ తండ్రి ముఠా 1996లో చంద్రబాబు సంకల్పించిన హైటెక్ సిటీ నిర్మాణానికి దురుద్దేశాలు ఆపాదించి దుష్ప్రచారాలు చేశారు. అడ్డుకునే కుట్రలకు పాల్పడ్డారు.
- విజన్ 2020 కాదు..420 అని అవహేళన చేశారు. కంప్యూటర్లు కూడు పెడతాయా అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారు.
- హైటెక్ సిటీ నిర్మాణానికి, సైబరాబాద్ రూపకల్పనకు నాడు ఎల్అండ్‌టీ, రహేజా మైండ్ స్పేస్ పార్క్‌తో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. అనుచిత వ్యక్తిగత లబ్ధి కోసం చంద్రబాబు ఆ సంస్థలకు అధిక రాయితీలు ఇచ్చారని దుష్ప్రచారం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు.
- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 5 వేల ఎకరాలు ఎందుకని ముం దుచూపులేని వంకర ప్రశ్నలు వేశారు.
- 1996కు పూర్వం హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతులు కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే.
- 2023-24లో హైదరాబాద్ నుంచి రూ.2.70 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయి.
- నేడు సైబరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 294 నియోజక వర్గాలలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలోని 30 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది.
- తెలంగాణ ప్రభుత్వ ఆదాయంలో 60 శాతం నేడు హైదరా బాద్ నుంచే వస్తోంది. ఈ ఆదాయంతోనే తెలంగాణాలోని 119 నియోజకవర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వగలు గుతోంది.
- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నేడు రెండు రాష్ట్రాలకు వరప్రసాదంగా ఉంది. 5 వేల ఎకరాలు కూడా సరిపో ని పరిస్థితి ఏర్పడుతోంది.
- పై అంశాలు పరిశీలించినప్పుడు నాడు జగన్ తండ్రి ముఠా చంద్రబాబుకు అంటగట్టింది దురుద్దేశాలేనని స్పష్టమైంది. అసూ యతో, దుర్బుద్ధితో నాడు చంద్రబాబు సంకల్పించిన అభివృద్ధి యజ్ఞానికి విఘాత చర్యలు చేశారని తేలింది.
- నేడు జగన్ ముఠా కూడా అదే దుర్మార్గ దారినే ఎంచుకుం ది. గతం నుంచి నేర్చుకోక..అభివృద్ధి నిరోధక చర్యలకు పాల్పడు తోంది. అబద్ధపు ప్రచారాలే కొనసాగిస్తోంది.
- అందులో భాగంగానే సాక్షి చంద్రబాబు సింగపూర్ పర్యటన పై విషపు రాతలు రాస్తోంది..దురుద్దేశాలు ఆపాదిస్తోంది.
- చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సింగపూ ర్, మలేషియా పర్యటించారు. అక్కడి అభివృద్ధిని పరిశీలించి సైబ రాబాద్‌ను నిర్మించారు.
- నేడు ప్రజా రాజధాని అమరావతిని మరో సైబరాబాద్ చేసి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడానికి చంద్రబాబు, నారా లోకేష్ సింగపూర్‌లో పర్యటి స్తున్నారు.
- శ్రీకృష్ణుడు పుట్టగానే కంసుడు వణికినట్టు సింగపూర్ కన్సార్టి యం తిరిగివస్తే అమరావతి ఎక్కడ అభివృద్ధి అవుతుందో అనే భయం జగన్ ముఠాకు పట్టుకుంది. అందుకే తిరిగి అబద్ధపు ప్రచారాల వేగం పెంచింది.
- అమరావతిలో సింగపూర్ కన్సార్టియంకు 250 ఎకరాలు ఉచితంగా ఇచ్చారనే వర్దెల్లి మురళి ఆరోపణ ఒక పెద్ద అబద్ధం. మొదటి దశ అభివృద్ధిలో భాగంగా ఎకరా రూ.4 కోట్లకు ఏపీ ప్రభుత్వం సింగపూర్ కన్సార్టియంకు ఇచ్చే విధంగా నిర్ణయం జరి గింది కానీ ఉచితంగా కాదు.
- సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్ అరెస్టుకు, సింగపూర్ కన్సార్టియంకు సంబంధం లేదు. ఆయన 3 లక్షల డాలర్ల విలువైన అంటే సుమారు రూ.2.50 కోట్ల విలువైన విమాన టికెట్లు, హోటల్ గదుల ఖర్చులు, మ్యూజికల్ టికెట్లు లాంటి గిఫ్టులు తీసుకున్నారనే దానిపై ఏడాది జైలుశిక్ష అనుభవించి విడుదలయ్యా రు. ఈ రెండున్నర కోట్ల లంచాలు ఓంగ్‌బెంగ్‌సెంగ్ అనే కంపెనీ నుంచి తీసుకున్నారు. దానికి, అమరావతి కన్సార్టియంకు ఏ సం బంధం లేదు. దీన్ని బోడిగుండు, మోకాలుకు ముడిపెట్టినట్టు అమ రావతికి అంటగట్టడం దుర్మార్గం.
- రూ.రెండున్నర కోట్ల లంచానికి ఈశ్వరన్ తన ఎంపీ సీటు ను, మంత్రి పదవిని కోల్పోయి ఏడాది జైలుశిక్ష అనుభవించారు.
- మరి జగన్‌రెడ్డి, ఆయన ముఠా చేసిన వేల కోట్ల కుంభకోణా లకు ఎన్ని సంవత్సరాల పాటు జైల్లో ఉండాలి? వీరు రాజకీయ పదవుల అర్హత శాశ్వతంగా ఉండే హక్కు కోల్పోరా? వీరా అవినీతి గురించి నీతులు చెప్పేది?
- కియా పరిశ్రమ లాగా సింగపూర్ కన్సార్టియంను రద్దు చేయకుండా జగన్ ప్రభుత్వం కొనసాగించి ఉంటే ఏపీలో లక్షలాది ఉద్యోగాలు, ఉపాధి ఈపాటికే వచ్చి ఉండేవి. ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం వచ్చి అప్పుల బాధ ఉండేది కాదు.
- జగన్ ప్రభుత్వ తప్పిదాలను సరిచేయడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు సింగపూర్ పర్యటన చేపట్టారు. ఈ పర్యటనకు పారిశ్రామికవేత్తల నుంచి, సింగపూర్ తెలుగు వారి నుంచి విశేష స్పందన వస్తోంది.

- గురజాల మాల్యాద్రి
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# హంద్రీనీవాకు జలకళ

- 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తి
- రాయలసీమ ప్రజల మోముల్లో సంతోషం
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి రామానాయుడు
- హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాయలసీమ జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తయినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తి చేయలేని ఈ పనుల ను తాము సంవత్సరం వ్యవధిలో పూర్తి చేసినట్లు తెలిపారు. హంద్రీనీవా ఫేజ్-2లో కూడా 3850 క్యూసెక్కులు తరలించేందు కు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావచ్చాయని వివరించారు. హంద్రీనీవా కాలువ కృష్ణా జలాలతో నిండుగా ప్రవహిస్తుంటే రాయలసీమ ప్రజలు హారతులతో స్వాగ తం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల పురోగతి విషయంలో సకాలంలో స్పందించనందుకు ఇద్దరు ఈఈలకు మెమోలు జారీ చేయాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌లో లైనింగ్, బెంచింగ్ పనులు ఆలస్యం కాకుండా 2026 జూన్ కల్లా పూర్తయ్యేలా పనులు చేయాలని అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు. వెలిగొండ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులకు వెంటనే టెండర్లు పిలవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం అంటూ గత పాలనలో జగన్ మోసం, దగా చేశాడ న్నారు. మనం వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈ.ఎన్.సి. నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**జీవనోపాధికి మెరుగుకు బ్యాంకు రుణాలు దోహదం - రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ముద్రయోజన రుణ కల్పన పథకం కింద చిన్న వ్యాపారాలకు పూచికత్తులేని ఆర్థిక సహాయం పొంది జీవనోపాధులు మెరుగుపరుచుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి ముద్రా రుణాలు, ఉన్నతి, శ్రీనిధి కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ , ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఎంటర్ప్రైజెస్, భారతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమం, అవసరమైన శిక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముద్ర యోజన పథకం కింద రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలను పొందే అవకాశం ప్రస్తుతం ఉందన్నారు. గతంలో గరిష్ట పరిమితి రూ.10 లక్షలు మాత్రమే ఉండేదన్నారు వ్యాపార అవసరాలు, వృద్ధి దశ ఆధారంగా రుణాల కల్పన తొలుతగా 50 వేలు నుండి 5 లక్షల వరకు ప్రారంభించి నాలుగో దశలో బ్యాంకులకు తిరిగి చెల్లించే విధానంపై నమ్మకాన్ని పెంపొందించుకుంటూ తరుణ్ ప్లస్ ద్వారా రూ.10 లక్షల నుండి 20 లక్షల వరకు పూచీకత్తులేని రుణం పొందవచ్చునన్నారు.ఈ రుణాలు తయారీ రంగం, వాణిజ్యం, సేవలు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు అందుబాటులో ఉంటాయని, ఈ పథకం ముఖ్యంగా మహిళా పారిశ్రామిక వేత్తలను, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిందన్నారు. డీఆర్డీఏ పీడీ జై చంద్ర గాంధీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవ వర్మ, తదితరులు మాట్లాడారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ ప్రక్రియను మంత్రి చేతుల మీదుగా నిర్వ హించారు. తోట బేబీ అనే మహిళకు మంజూరైన రూ.7 లక్షల బ్యాంకు రుణం చెక్కును మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, ఎంపీడీవో పద్మజ్యోతి, ఇతర శాఖల అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కూటమి పార్టీ నాయకులకు అవగాహన**

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, బ్యాంకులు ప్రజలకు అందిస్తున్న రుణ సౌకర్యాలపై అధికారులు అవగాహన కల్పించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఇతర నాయకులు సమక్షంలో బ్యాంకుల ద్వారా ఏ ఏ రుణాలు పొందవచ్చు, ఏ అధికారులను సంప్రదించాలి, పొందిన రుణం ద్వారా లబ్ధిదారులకు ఏ మేర రాయితీ వస్తుంది అనే విషయాలపై అవగాహన కల్పించారు.

# క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- స్పోర్ట్స్ సిటీకి త్వరలోనే శంకుస్థాపన
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం



తిరుపతి (చైతన్యరథం): ఆనాడైనా ఈనాడైనా క్రీడల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి పనిచేస్తున్నారని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చిత్తూరు డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025(సీనియర్ మెన్ అండ్ ఉమెన్) పోటీలను మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. తొలుత పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. సీఎం చంద్ర బాబు మొదటి నుంచి క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వివరించారు. టీటీడీ, శాప్ నిధులతో ఆనాడే శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సును ఆయన నిర్మించారు. ఏపీ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే సంకల్పంతో అంతర్జాతీయ క్రీడాకారులకు స్థలాలు కేటాయించి అకాడమీల స్థాపనలకు కృషిచేసిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. గత 30 ఏళ్లుగా బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఫెడరేషన్లు సమర్ధవంతంగా పనిచేస్తూ బ్యాడ్మింటన్ క్రీడను ముందుకు తీసుకెళ్లడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ క్రీడా సదుపాయాల కల్పనకు సీఎం కృషి చేస్తున్నారని వివరించారు. అత్యుత్తమ క్రీడా విధానాలు రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపా రు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు అపారమైన కృషి చేస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సదుపాయాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు భవిష్య త్తులో మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా క్రీడాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో శశి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓవర్‌లోడ్ లారీలపై స్పీకర్ స్వయంగా చర్యలు

**- స్థానికుల ప్రశంసలు**



నర్సీపట్నం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీసుకున్న చొరవకు అక్కడి ప్రజలు ప్రశంసలు కురిపించారు. నర్సీపట్నంలో ఓవర్‌లోడ్‌తో వెళుతున్న కొన్ని లారీలను గమనించిన స్పీకర్.. వాటిని ఆపి బిల్లుల్ని పరిశీలించారు. పరిమితికి మించి లోడ్ ఉండటంతో ఆ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం మీడియాతో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. తాళ్లపాలెం వంతెన ఇప్పటికే శిథిలావస్థకు చేరిందన్నారు. దానిపైనుంచి ఓవర్‌లోడ్‌తో లారీలు వెళ్తే కూలిపోయే అవకాశముందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందన్నారు.

పయనీర్ అల్యూమినియం పరిశ్రమ నుంచి ఓవర్‌లోడ్‌తో లారీలు తిరగడంతో రాచపల్లి వయా తాళ్లపాలెం-అనకాపల్లి మార్గంలో వంతెనలు బలహీనపడ్డాయి. ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆ వంతెనలను పరిశీలించారు. ఈ క్రమంలో మంగళవారం విశాఖపట్నం నుంచి వస్తున్న అయ్యన్నపాత్రుడు.. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలను చూసి వాటిని ఆపించారు. అనంతరం పోలీసులను పిలిపించి వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.

# విద్యార్థినికి మంత్రి సుభాష్ లాప్టాప్ బహుకరణ



రామచంద్రపురం (చైతన్యరథం): ఇంజనీరింగ్, డిప్లమా చదువుకునే విద్యార్థులకు లాప్టాప్ అవసరం ఎంతైనా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం మంత్రి సుభాష్ వ్యక్తిగత డ్రైవర్ అప్పలరాజు కుమార్తె దేవికకు లాప్టాప్ అందించారు. దేవిక డిప్లొమాలో కంప్యూటర్ సైన్స్ చదువుకుంటోంది. ఆమె అవసరాన్ని తెలుసుకున్న మంత్రి సుభాష్ లాప్టాప్‌ను బహుమతిగా అందించారు. టెక్నాలజీ ద్వారా మేధాశక్తిని పెంపొందించుకొని మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని దీవించారు. విద్యకు సంబంధించిన ఏ అవసరం వచ్చినా తాను సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం కూడా దేవికకు ఆశీస్సులు అందజేశారు.

# సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా

**- జగన్‌కు మంత్రి డోలా సూటి ప్రశ్న**

**- పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతర శ్రమ**

**- సింగపూర్ పర్యటనతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. గతంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహారయాత్రలు చేసి ప్రజా ధనం దుర్వినియోగం చేశారు తప్ప రాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులు శూన్యమన్నారు. 5 ఏళ్ళ జగన్ విధ్వంస పాలనతో సింగపూర్‌తో రాష్టానికి ఉన్న సత్సంబంధాలు దెబ్బతీశారు. నేడు చంద్రబాబుపై నమ్మకంతో సింగపూర్ ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమలు పెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నాటి నుంచి అన్ని దేశాల నుంచి ఏపీకి పరిశ్రమలు బారులు తీరుతున్నాయి. చంద్రబాబు నాయుడు అపోలో టైర్స్ కంపెనీ తెచ్చారు.. 5 ఏళ్లలో జగన్ కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా? పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నాం. సీఎం సింగపూర్ పర్యటనతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రానున్నాయి. దీనివల్ల రాష్ట్ర యువతకు మేలు జరుగుతుంది. నాడు పెట్టుబడులు ఏవంటే కోడిగుడ్డు కథలు చెప్పినవాళ్లు కూడా నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్‌ని విమర్శించడం సిగ్గుచేటని ఒక ప్రకటనలో మంత్రి డా. స్వామి తప్పుబట్టారు.

# కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు
- ఫలితాల వరకు కష్టపడి పనిచేయాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ప్రకాశం/తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి గ్రామ టీడీపీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఆగస్టు 10న కొండపి పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి నాయకులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఏడాదిలోనే నియోజకవర్గంలో ప్రత్యేకించి కొండపి గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేటి నుంచి ఎన్నికల ఫలితాల వరకు టీడీపీ నేతలు బీజేపీ, జనసేన నాయకులు ఈ ఎన్నికలపై దృష్టి సారించాలని సూచించారు. కొండపి ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా పనిచేసి కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు

- జగన్‌రెడ్డి పాలనతో రాష్ట్రానికి చెడ్డపేరు
- నేడు కంపెనీలు తెస్తుంటే దుష్ప్రచారమా?
- పరిశ్రమలు వస్తుంటే భయపడుతున్నారు
- చంద్రబాబు బ్రాండ్‌తోనే పెట్టుబడులు
- సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ అనేక రకాల కుట్రలు చేస్తుందని సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవా రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుషులు యజ్ఞం చేస్తుంటే రాక్షసులు భగ్నం చేసేందుకు ప్రయత్నించినట్లుగా చంద్రబాబు మంచి పనులు చేస్తుంటే జగన్ అడ్డుకుంటున్నారు. 2014-19లో ఏపీ రాజధాని నిర్మాణానికి సింగపూర్ కంపెనీ టెండర్ దక్కించుకుంటే జగన్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పటి ప్రభుత్వం క్షమాపణ చెప్పుకోవాల్సి వస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి ప్రయత్నిస్తుంటే జగన్‌కు భయం పట్టుకుంది. చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలను జగన్ అడ్డుకుంటున్నారు. వైసీపీ నాయకులు జగన్ ప్రాణానికి హాని ఉందనే దుష్ప్రచారానికి తెరలే పారు. చంపండి, నరకండి, రప్పా రప్పాలాడించండనే పేటెంట్ వైసీపీకే దక్కిందని వ్యాఖ్యానించారు.

**చంద్రబాబును చూసి సింగపూర్ ముందుకొస్తుంది**

చంద్రబాబు, లోకేష్‌లు సింగపూర్ నుంచి కంపెనీలను ఆకర్షిస్తుంటే వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది. ఇతర దేశాల వారికి కంపెనీల పేరుతో భూములిచ్చేస్తున్నారంటూ జగన్ అండ్ కో దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు సింగపూర్ అధికారులతో భేటీ అయ్యారు. మళ్లీ 2014-19లో లాగా ఏపీ రాజధాని అమరావతికి నిర్మాణానికి సింగపూర్ మద్దతు ఇవ్వాలని కోరారు. గతంలోలా స్విస్ ఛాలెంజ్ విధానంలో సింగపూర్ భాగస్వామి కావాలని కోరారు. ఈ సందర్భంగా సింగపూ ర్‌కు చెందిన ఓ మంత్రి ట్వీట్ చేస్తూ 2014-19లో చంద్రబాబు హయాంలో ఏపీ క్యాపిటల్‌కు సపోర్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా స్విస్ ఛాలెంజ్ విధానంలో కూడా టెండర్ సింగపూర్ కంపెనీలు తెచ్చుకోవడం జరిగింది. కానీ కొత్త ప్రభుత్వం 2019 లో రాగానే ఈ సింగపూర్ కన్సార్టియంను పంపించి వేయడం జరిగిందని తెలిపారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పుడు పనులకు నేడు సీఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సింగపూర్ కన్సార్టియంను మళ్లీ మేము తీర్చే ఉద్దేశం లేదు. ఎందుకంటే గత ప్రభుత్వం చేసిన నష్టం చాలా పెద్దది. అటువంటి డామేజ్ గతంలో ఎవరూ ఎక్కడా చేసి ఉండరు. అయితే చంద్రబాబును చూసి మేము ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మా వంతు మేము సహకరిస్తామని చెప్పారు. ఆయనను చూసే ముందుకు వస్తున్నామని చెప్పారు.

**తాడేపల్లి ప్యాలెస్‌కు భయం పట్టుకుంది**

వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి అనేక భూ ములు దోచుకోవాలని ప్రయత్నించారు. అయితే కూటమి ప్రభు త్వం అధికారంలోకి రాగానే ఆ యాక్టును రద్దు చేశారు. జగన్‌రెడ్డి వైసీపీ నాయకులు చేసే దుష్ప్రచారాలు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగు తున్న వాస్తవాలు వేరు. చంద్రబాబు పరిశ్రమలు తెచ్చి రాష్ట్ర ప్రజ ల భవిష్యత్తు బాగుచేసేందుకు ప్రయత్నిస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ లోని నాయకులకు భయం చుట్టుకుంది. మేము ఇంక ఉండలేమే మోనని భయం పట్టుకుంది. కుట్రలతో అభివృద్ధిని ఎలా అడ్డుకో వాలా అని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. చనిపోయే వైసీపీ పార్టీని ఎలా కాపాడుకోవాలా అని ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రాణానికి హాని ఉంది అని చెప్పి ఒక కొత్త డ్రామా మొదలుపెట్టా రు. జగన్‌రెడ్డిని ఎవరైనా హాని తలపెట్ట గలరా చంపడం, గొడ్డలి పోట్లు ఇటువంటి సంస్కృతి పేటెంట్ వైసీపీ వాళ్లకే ఉంది.

**ప్రాణహాని అంటూ డ్రామా**

జగన్ ఎయిర్‌పోర్టుకు వస్తున్నాడంటే గంట ముందు ఎవరినీ ఎయిర్ పోర్టు పరిసరాలకు వెళ్లనివ్వడం లేదు. ఈ విషయంలో కొందరు సీఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. జగన్‌రెడ్డి వస్తు న్నాడంటే గంట ముందే వెహికల్స్ పోనివ్వకుండా ఆపుతున్నారు. ఎవరైనా వీఐపీలు వస్తున్నారంటే ఐదు నిమిషాల ముందు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తారు..జగన్ వస్తున్నాడంటే గంట ముందు నుంచి ట్రాఫిక్ ఆపేయడం అన్యాయం. జగన్‌కు ఇంతటి సెక్యూరిటీ ఉన్న ప్పటికీ ప్రాణహాని ఉందనడంలో అర్థం లేదు. ఇదంతా పబ్లిసిటీ స్టంట్ మాత్రమేనని పేర్కొన్నారు.

**పరిశ్రమలను అడ్డుకుంటున్నారు**

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రాకుండా జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నాడు. అమరావతి నిర్మాణానికి రుణం కోసం వరల్డ్ బ్యాంకు దగ్గరికి మనం అప్రోచ్ అయితే ఇవ్వొద్దు ఇక్కడ రకరకాల సమ స్యలు ఉన్నాయి. అని చెప్పి ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా? అమరావతిలో పెట్టుబడులకు ముందుకొస్తుంటే ఇక్కడ పరిస్థితులు సరిగ్గా లేవని పుల్లలు పెట్టి ఆ కంపె నీలకు ఈ మెయిల్స్ పెట్టి ఫోన్లు చేసి బెదిరించటం వాస్తవం కాదా? పరిశ్రమలు ఆకర్షించేదానికి నేడు కూటమి ప్రభుత్వం కొత్త కొత్త పాలసీలు తేవటం జరిగింది.ఐటీ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్‌ఎంఈ పాలసీ,ఎల్రక్టానిక్ పాలసీస్ ఇలా దాదాపు 22కొత్త పాలసీలు కూటమి ప్రభుత్వం తీసుకు రావటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రో బిజినెస్ ఇండస్ట్రీ ఫ్రెండ్లీ వన్ ఆఫ్ ద బెస్ట్ స్టేట్స్ ఇన్ ఇండియా అని చెప్పి దేశమంతా కొనియాడుతున్నారు. నేషనల్ మీడి యాలో కూడా లోకేష్ ఏ విధంగా కంపెనీలు ఆకర్షిస్తు న్నారో వివరిస్తూ అనేకసార్లు నేషనల్ మీడియాలో ఈ అంశం గురించి ప్రస్తావించడం జరిగింది. ఇంత అద్భు తమైన పని జరుగుతుంటే దాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ఏ విధంగా చేస్తారు? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్స రంలోనే లక్ష 80 వేల కోట్ల పెట్టుబడులు తరిమేశాడు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌ను తరిమేశారు, హెచ్‌సీఎల్‌ను తరిమేశారు. ఐబీఎం కంపెనీని తరిపేశారు, హెచ్ఎస్‌బీసీని తరిపేశారు, లూలూ గ్రూప్, అమరరాజా, కియా కంపెనీ, అశోక్ లేలాండ్ ఇలా అనేక సంస్థలను తరిమేశారు. రాష్ట్రాన్ని 20 ఏళ్ళ వెనక్కి తీసుకెళితే కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే అనేక కంపెనీలు తెచ్చి రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తుందని తెలిపారు.

### పంచాయతీ కార్యదర్శి చేతివాటం

# కాంట్రాక్టర్‌కు ఇవ్వాల్సిన డబ్బు స్వాహా



- ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసం
- రీ సర్వేలో భూములు మరొకరికి ఎక్కించారు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదుల వెల్లువ

మంగళగిరి (చైతన్యరథం): సర్వశిక్షా అభియాన్ ద్వారా తమ సొంత నిధులతో గ్రామంలో స్కూల్ ప్రహరీని నిర్మిస్తే.. తమకు రావాల్సిన నిధులను పంచాయతీ సెక్రటరీ ఎస్.కె.బాషా డ్రా చేసు కున్నాడని బాపట్ల జిల్లా లింగసముద్రం మండలం వెంగళాపురం గ్రామానికి చెందిన గోకంటి కిరణ్ ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకుని నగదు ఇప్పించాలని టీడీపీ కేంద్ర కార్యాలయం లో మంగళవారం ప్రజా వినతుల కార్యక్రమంలో వినతిపత్రం అం దజేశారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ అర్జీలు స్వీకరించారు.

**రీ సర్వేలో భూములు మరొకరికి ఎక్కించారు**

గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో తమ భూమిని అధికారులే మరో వ్యక్తి పేరుపైకి అక్రమంగా మార్చారని విజయనగరం జిల్లా డెంకాడ మండలం బంగార్రాజుపేట గ్రామానికి చెందిన సత్యనా రాయణ ఫిర్యాదు చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని అభ్యర్థించాడు. తమకు చెందిన స్థలాన్ని పొట్నూరు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఆక్రమించి ఇబ్బంది పెడుతున్నాడని ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు గ్రామానికి చెందిన డి.రామకృష్ణ ఫిర్యాదు చేశాడు.

**ట్రేడింగ్ పేరుతో రూ.20 లక్షలు కొట్టేశారు**

ట్రేడింగ్ పేరుతో కొంతమంది వ్యక్తులు టెలిగ్రామ్‌లో తనకు పరిచయమై తన వద్ద రూ.20 లక్షలు కొట్టేశారని గుంటూరు జిల్లా చేబ్రోలు మండలానికి చెందిన చైతన్య అనే యువకుడు ఫిర్యాదు చేశారు. ట్రేడింగ్ పేరుతో తనను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు పూండ్ల గ్రామంలో తనకు 7 ఎకరాల పొలం ఉందని.. తమ భూముల పైన ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని తన చేలోకి వెళ్లకుండా ఆక్ర మణదారులు అడ్డుపడుతున్నారని నెల్లూరు జిల్లా సైదాపురం మండలానికి చెందిన వెంకటసుబ్బయ్య ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాలు సృష్టించి తమను ఇబ్బంది పెడుతు న్నారని ఫిర్యాదు చేశారు.



# ప్రైవేటుకు దీటుగా మరింత నాణ్యమైన విద్య

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ
- పీ4 పథకం అంటే బడుగులకు గొడుగు వంటిదే
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి




అద్దంకి (చైతన్యరథం): ప్రైవేటు స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు సుమారు 140 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలతో పాటు విద్యార్థులతోనూ మంత్రి మాట్లాడారు. పుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు పాత భవనం స్థానంలో కొత్తది కావాలంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ప్రహరీ గోడతో పాటు పాఠశాలకు నూతన భవనాన్నిఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల వరకు తారు రోడ్డు వేయిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ స్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. పోటీతత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా, మంచి వాతావరణం ఉండేలా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. దూర ప్రాంత విద్యార్థులు పాఠశాల మానుకోకుండా సైకిళ్లను అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ కమిటీ కూడా పాఠశాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. అదే విధంగా గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వచ్చి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పీ4 పథకం ద్వారా సమాజంలో సమూల మార్పుల వస్తాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల వారికి, ఆర్థిక బలహీనులకు సహాయం చేసేందుకు ఉన్నత వర్గాల వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించిన కేసీ పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులను, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం

గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణితో కలిసి కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మణికేశ్వరం ఎస్సీ కాలనీలో నివేశన స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రూ. 13 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని చెబుతూ పనులు ప్రారంభించాలని ఎస్‌డీసీని ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

### అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు..

## 2 నుండి జమ చేసేందుకు చర్యలు

- అధికారులతో సమీక్షలో సీఎస్ విజయానంద్
- రైతులందరూ ఈ-కేవైసీ, ఎన్సీపీఐ మ్యాపింగ్ చేసుకోవాలి



అమరావతి (చైతన్యరథం): ఆగస్ట్ 2వ తేదీన అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ వెల్లడించారు. ఈ అంశంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా మరింత చేయూతను అందించే లక్ష్యంతో సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల వంతున అన్నధాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఇంకా ఈ-కేవైసీ, ఎన్సీపీఐ మ్యాపింగ్ కానివారు వెంటనే సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రందించి ప్రక్రియను పూర్తి చేయించుకోవాలన్నారు. ఈ పథకం అమలుకు మరో మూడు రోజులు వరకూ సమయం ఉన్నందున ఈ రెండు అంశాలు పెండింగ్‌లో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

అదే విధంగా ఈ-కేవైసీ, ఎన్సీపీఐ మ్యాపింగ్ కాని రైతులందరూ త్వరితగతిన వాటిని చేయించుకోవాలంటూ ఆర్టీజీఎస్ ద్వారా ఆయా రైతులందరికీ సంక్షిప్త సందేశం(ఎస్ఎంఎస్) పంపాలని ఆర్టీజీఎస్ సీఈఓను సీఎస్ విజయానంద్ ఆదేశించారు. అన్నధాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి అనర్హులుగా గుర్తించి తిరస్కరించబడిన వారికి అందుకు సంబంధించిన కారణాలను రైతు సేవా కేంద్రాల ద్వారా స్పష్టంగా తెలియజేయాలని వ్యవసాయశాఖ అధికారులును సీఎస్ ఆదేశించారు. అంతేగాక తిరస్కరించిన వారి వివరాలను ఆగస్ట్ 1వ తేదీలోగా మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడైనా అర్హత గల వారిని గుర్తిస్తే వెంటనే వారిని అర్హుల జాబితాలో చేర్చాలని స్పష్టం చేశారు. కొంతమంది రైతులకు సంబంధించిన భూమి మ్యూటేషన్ ప్రక్రియ చేయకపోవడం, ఆధార్ సీడింగ్ సరిగా నమోదు కాకపోడవం, చనిపోయిన వారికి సంబంధించిన అంశాలపై రెవెన్యూ శాఖ తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఈ పథకం వర్తించలేదని వచ్చే ఫిర్యాదులపై రెవెన్యూశాఖ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై గురువారం నిర్వహించే కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా చర్చిస్తామని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

అంతకు ముందు వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ పథకం అమలుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఈ-క్రాప్, ఈ-కెవైసిలో నమోదు తప్పనిసరని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కు సంబంధించి రైతులు వారి స్టేటస్‌ను అన్నదాత సుఖీభవ పోర్టల్, మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబరు 155251 కు ఫోన్ చేసి కూడా తెల్సుకోవచ్చని తెలిపారు.

ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, ఆర్థిక శాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్, అదనపు సిసిఎల్ఏ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీజీఎస్ సిఇఓ ప్రఖర్ జైన్, యుబిఐ ఎజియం శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా సిసిఎల్ఏ జయలక్ష్మి, సిఎం కార్యదర్శి రాజమౌళి,పలువురు బ్యాంకరులు పాల్గొన్నారు.

## 25 నుండి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




అమరావతి (చైతన్యరథం): ఆగస్ట్ 25 నుండి 31వ తేదీ వరకూ వారం రోజుల పాటు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయున్నామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో మంత్రిమాట్లాడుతూ ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్రంలోని 1,45,97,486 మందికి ఉచితంగా పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను స్థానిక శాసన సభ్యులు, జిల్లా స్థాయిలో మంత్రులు, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో సభలు నిర్వహించి ఈ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నామన్నారు.

దేశంలోనే ప్రప్రథమంగా 96.05 శాతం మేర రేషన్ కార్డుల కేవైసీని పూర్తి చేసి దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాల్లోపు, 80 సంవత్సరాలు పైబడిన మొత్తం 11,47,132 మందికి కేవైసీ చేయాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు రాష్ట్ర వ్యాప్తంగా 16,08,612 దరఖాస్తులు రాగా వాటిలో 15,32,758 దరఖాస్తులను సానుకూలంగా పరిష్కరించామని, కేవలం 4.72 శాతం దరఖాస్తులను మాత్రమే తిరస్కరించామని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం ఉన్న పాత రేషన్ కార్డుల విధానాన్ని డిజిటలైజ్ చేసి స్మార్ట్ కార్డులు జారీచేసేందుకు ప్రభుత్వం ఎంతో కసరత్తు చేసిందన్నారు. భద్రత, జవాబుదారీతనం, పారదర్శకతతో కూడిన విధంగా ఈ స్మార్ట్ కార్డులను రూపొందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ సూచనల మేరకు స్మార్టు కార్డులపై రాజకీయ నాయుకుల ఫొటోలు లేకుండా కుంటుంబ పెద్ద ఫొటోతో పాటు సభ్యులు పేర్లన్నీ కార్డులో పొందుపర్చామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టరుతో అనుసంధానం చేశామని, తద్వారా ట్రాన్జాక్షన్ జరగగానే సెంట్రల్ ఆఫీసులో నమోదు అయ్యే విధంగా ఈ కార్డును రూపొందించామన్నారు.

రేషన్ పంపిణీకి సంబంధించి ఏఎస్ఆర్ జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని తానే స్వయంగా ఆ జిల్లాలో పర్యటించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**విజయవంతంగా దీపం-2**

గత ఏడాది నవంబరులో దీపావళి నుండి ప్రారంభించిన దీపం-2 పథకం విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మొదటి విడతలో 97.59 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.764 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేశామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రారంభమైన రెండో విడతలో ఇప్పటి వరకూ 93.46 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.747 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేశామన్నారు. మరో రూ.35 కోట్లు అడ్వాన్సుగా ఆయిల్ కంపెనీల వద్దే ఉన్నట్లు తెలిపారు. రెండో విడత కింద ఇంకా సిలిండర్లు పొందనివారంతా ఈ నెలాఖరులోపు పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు రాయితీ సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియను ప్రారంభించేందుకు ఎన్.టి.ఆర్., కృష్ణా జిల్లాల్లో పైలెట్ ప్రాజక్టును అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగుతున్న తొలి అడుగు


మోపిదేవి మండలం కె.కొత్తపాలెం, పెదప్రోలు గ్రామాల్లో కార్యకర్తల పర్యటన


కంకిపాడులో తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


పలాసలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌతు శిరీష


ధర్మవరంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న పరిటాల శ్రీరాం


యర్రగొండపాలెంలో పర్యటిస్తున్న టీడీపీ నేత గూడూరి ఎరిక్షన్‌బాబు


పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో కలిసి ప్రచారం చేపట్టిన మాజీమంత్రి


నరసరావుపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆరవిందబాబు, మన్నవ మోహన్‌కృష్ణ


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నసీర్


నందిగామలో కార్యకర్త యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తంగిరాల


మైనార్టీ సోదరులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


కవిటి మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీ. అశోక్


కావలిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యే


విజయవాడ తూర్పులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె


బనగానపల్లెలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి


రాజానగరంలో పర్యటిస్తున్న టీడీపీ నేత బొడ్డు వెంకటరమణచౌదరి


తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళా వెంకట్రావు



డోన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తదితరులు


ఇంటింటికి వెళ్లి తజూకరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

## వచ్చే ఏడాది మార్చిలోగా రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి

●వెల్లడించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



పలాస (చైతన్యరథం): పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని వచ్చే ఏదాది మార్చి నెలలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైల్వే ఫ్లైఓవర్ వంతెన పునః పనులకు శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా సహకారంతో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కృషితో రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభించగలిగామన్నారు. రైల్వేశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కలిసి కృషి ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 6 కోట్ల బిల్లులను గుత్తేదారులకు చెల్లించినట్లు వెల్లడించారు. రైల్వే వంతెన పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరంతర పర్యవేక్షణతో పనులు వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జిల్లాకు తీసుకువచ్చి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిను ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. రైల్వే వంతెన నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని, రైల్వే శాఖ నుండి నష్టపరిహారాన్ని కూడా పంపిణీ చేస్తామన్నారు.

### ప్రజల సహకారంతోనే ఎయిర్ పోర్టు నిర్మాణం

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి పేర్కొన్నారు. శ్రీకాకుళం, కుప్పం జిల్లాలో ఎయిర్పోర్టు నిర్మాణాలకు ప్రభుత్వం ప్రతిపాదించిందని, ఇందుకోసం టిడ్కో నుండి నిధులు మంజూరు చేసి సర్వే నిర్వహించి భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే వలన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అమరావతి ల్యాండ్ పోలింగ్ విధానం పాటించి ఇక్కడ రైతులకు న్యాయం జరిగేటట్లు, అదేవిధంగా విమానాశ్రయము నిర్మించి అభివృద్ధి చెందే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే గౌతు శిరీషా మాట్లాడుతూ...** ఎన్నికల మీ మేరకు తొలి సంవత్సరంలోనే 80 శాతం వరకు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేయడంతో పాటు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్ షోర్ ప్రాజెక్టు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు పూర్తి స్థయిలో నిధులు రప్పించిన కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్న జగన్

● మండిపడ్డ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో “ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలిఅడుగు 4.1” కార్యక్రమం సాలూరు మున్సిపాలిటీలోని 12, 13, 15, 16, 17 వార్డులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కూటమి పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసే కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి సంధ్యారాణి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఏడాది కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని అన్నారు. సాలూరు పట్టణాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి హామీ ఇచ్చారు. కూటమి పరిపాలన పట్ల ప్రజల్లో నమ్మకం తిరిగి పెరిగిందని, కూటమి పరిపాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పరిపాలన సాగిందని, కాబట్టే వారిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని, ఆయినా వైసీపీ నేతల్లో ఏమాత్రం పశ్చాత్తాం లేదన్నారు. సంఘ విద్రోహశక్తుల్ని జగన్ చేరదీస్తున్నారని, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ మాఫియాలకు వత్తాసు పలుకుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తున్నాం!

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వంగలపూడి అనిత



మైలవరం (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విస్తృత ప్రచారం నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఆమె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వర్తింప చేసిన సంక్షేమ పథకాలపై వాకబు చేశారు. పిల్లల విద్యాభ్యాసం గురించి ప్రశ్నించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేశారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులను పలుకరించారు. స్వచ్ఛంద్ర-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ల సొమ్ము రీ ఎంబర్స్ మెంట్ గురించి ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమల్లో ఉత్పన్నమయ్యే పలు సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ... గొల్లపూడి మౌలా నగర్‌లో నేడు పర్యటించి ముస్లిం సోదర సోదరీమణుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. వారంతా ఏడాది పాలనలో పథకాల అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ప్రజల బాగోగులు, సంక్షేమ పథకాల వర్తింపు గురించి నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని, ఇంకా వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు అమలు చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడం కోసం కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడానికి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం వేదిక అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సూపర్ సిక్స్ పథకాలను దశల వారిగా అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ కింద రైతు సోదరులకు త్వరలోనే పెట్టుబడి సాయం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), గొల్లపూడి ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే "మాకు ముఖ్యం"

- టీడీపీ శాసనసభ్యులు గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. మంగళవారం సుపరిపాలన తొలిఅడుగులో భాగంగా స్థానిక ఏపీహెచ్బి, కంపోస్టు కోలనీలో పర్యటించి ఏడాది పాలనను వివరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు అందరికీ అందాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రతిపేదవానికి పక్కా ఇల్లు అందిస్తామని అన్నారు. ఏ సమస్యలున్నా మాకు సమాచారమందించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. యువకెరటం కేంద్ర మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్రాభివృద్ధిలో భాగమౌతున్నారని, శ్రీకాకుళం సుందరంగా తీర్చిదిద్దటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలను, వీలైనంత వరకు శాశ్వత పరిష్కారమందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్ష బృందం, ఏపీహెచ్బి, కంపోస్టు కోలనీ ఇన్ఛార్జ్ ఇతర నాయకులు, వార్డు ఇన్ఛార్జ్ లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేస్తున్న వైసీపీ : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో ఏపీలో శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని.. వైసీపీ అధికారంలోకి వచ్చేది ఏమి లేదని ఎద్దేవా చేశారు. మంగళవారం ఢిల్లీ వేదికగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుబడులు ఏపీకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. వైసీపీ ప్రభుత్వంతో తాము ఇబ్బందులు పడ్డామని సింగపూర్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారని గుర్తుచేశారు. రైతులు, ప్రజలు, వ్యాపారుల సంక్షేమ కోసం సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారని ఉద్ఘాటించారు.

# పల్నాడు నీటి అవసరాలను తీర్చే వరం వరికపూడిశెల

- ఏడు దశాబ్దాల వరికపూడిశెల ప్రాజెక్ట్ కల నెరవేరబోతుందన్న ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల (చైతన్యరథం): వరికపూడిశెల ప్రాజెక్ట్ అనేది కేవలం నీటిపారుదల పథకం కాదు, ఇది పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు ఒక ప్రతీక. పల్నాడు ప్రాంత నీటి అవసరాలను తీర్చే వరం. ఏడు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణం తరువాత, నీటిపారుదల రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. అనేక అడ్డంకులను అధిగమించి, ఈ ప్రాజెక్ట్ కోసం కీలకమైన అటవీ శాఖ క్లియరెన్స్ కోసం అవసరమైన 14 కోట్ల 81 లక్షల నగదును ప్రభుత్వం నేడు అటవీ శాఖ ఖాతాలో జమ చేసింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం, వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి ఊపిరిపోస్తూ, పల్నాడు జిల్లాలోని వినుకొండ, మాచర్ల నియోజకవర్గాలు, ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలో సుమారు 1,00,114 ఎకరాలకు సాగునీటిని అందించేందుకు దారితీస్తుంది. ఈ ప్రాజెక్ట్ స్థానిక రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడమే కాకుండా, ఈ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను గణనీయంగా పెంచి, ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడుతుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యము, నిర్వాహణ లోపాల వలన స్తంభించిపోయిన అనేక కీలక ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం అచంచలమైన నిబద్ధతతో ముందుకు సాగుతోంది. వరికపూడిశెల ప్రాజెక్ట్ ఈ దిశగా తీసుకున్న ముఖ్యమైన అడుగు. ఈ స్వప్నాన్ని సాకారం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ చేసిన అవిశ్రాంతమైన కృషికి, మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం." అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

# రూ.8 కోట్లతో గుడివాడలో అభివృద్ధి పనులు

- మున్సిపల్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): పట్టణంలో రూ.8 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. అతి త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని గుడివాడ సమగ్ర అభ్యున్నతే తన లక్ష్యమన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు, సురక్షిత త్రాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తీసుకోవలసిన చర్యలపై మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, అధికారులకు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే రాము కృషితో ఇటీవల మంజూరైన క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం నిధులు రూ.8 కోట్లతో పట్టణంలో చేయనున్న అభివృద్ధి పనులను ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధికి 8కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆ నిధులతో గుడివాడ పట్టణంలో రూ.3.18 కోట్లతో రోడ్లు, రూ.3.25 కోట్లతో డ్రైన్లు, రూ.1.17 కోట్లతో పార్కులు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. రూ.40 లక్షల నిధులతో టిడ్కో కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయనున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. పట్టణవ్యాప్తంగా చేయనున్న అభివృద్ధి పనుల అంచనాల నివేదికలను సాంకేతిక అనుమతుల కోసం ఇప్పటికే సిఆర్డిఏకు పంపామన్నారు.అనుమతులు మంజూరైన మూడు వారాల లోపుగానే అభివృద్ధి పనులన్నీ ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. గుడివాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎంఈ ఏఎస్ఎన్ ప్రసాద్, డిఈ సతీష్‌చంద్ర, వరప్రసాద్ శివాజీ పాల్గొన్నారు.

# పేర్ని కిట్టు.. వాస్తవాలు తెలుసుకో!... టీడీపీ నేతల సూచన

- పీఏసీఎస్ లలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయి
- డిమాండ్ మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాం



మచిలీపట్నం (చైతన్యరథం): నియోజకవర్గంలోని పీఏసీఎస్‌లలో యూరియా కొరత ఉందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) చేసిన వ్యాఖ్యలను నియోజకవర్గ టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్ని కిట్టు చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగు రైతు విభాగం జిల్లా అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే దుర్గా ప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కాశీ విశ్వనాథం, టీడీపీ నగర మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు, పలు పీఏసీఎస్ ల అధ్యక్షులు మాట్లాడారు. పీఏసీఎస్ లలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉంటే పేర్ని కిట్టు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర కృషితో నియోజకవర్గంలోని పీఏసీఎస్ లకు 139 టన్నుల మేర యూరియా రాగా ఇంకా 68 టన్నులు నిల్వలు ఉన్నాయన్నారు. మరో 250 టన్నులు యూరియా కూడా రానుందన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతాంగ సమస్యలను ఏ రోజు పట్టించుకోని పేర్ని కిట్టు నేడు రైతులపై ఎనలేని ప్రేమ ఉన్నట్టు చూపిస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు అందించనున్నట్టు తెలిపారు. సాగునీరు కూడా సకాలంలో అందజేసి రైతులను ఆదుకున్నామన్నారు. కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి సాగునీటి సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంటే యూరియా కొరత ఉందంటూ పేర్ని కిట్టు లాంటి వాళ్లు రాజకీయం చేయడం సిగ్గు చేటన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌కు నీతి సూక్తులు చెప్పే హక్కు లేదు : దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, జగన్ పాలనను ఐదేళ్ల అవినీతి, అగాధాల మయం అంటూ విరుచుకుపడ్డారు. "గవర్నర్‌ను కలిశాక మీడియాకు ఎందుకు మౌనం పాటించావ్ జగన్ రెడ్డి? రైతుల సమస్యల గురించి మాట్లాడావా, ప్రజల బాధలు విన్నావా, లేక సూపర్ సిక్స్ పథకాల గురించి చర్చించావా? చెప్పలేని నిజాలే ఉంటేనే బయటికి వచ్చి మాట్లాడలేని పరిస్థితి," అంటూ దేవినేని ఉమా ధ్వజమెత్తారు.

**ప్రజల రక్తమాంసాలతో లిక్కర్ వ్యాపారం చేసిన జగన్**

"రూ.3750 కోట్ల మద్యం కుంభకోణానికి 'బిగ్ బాస్' జగన్మోహన్ రెడ్డే. నాసిరకం మద్యం వల్ల ఐదేళ్లలో 30 వేల మంది మరణించారు. ఈ కుంభకోణంలో భాగస్వామిగా మారిన జగన్, మిథున్‌రెడ్డిని జైలులో చిప్పకూడు తినేలా చేశాడు. అయినా జగన్ మాత్రం చెవిరెడ్డి గురించి శోకాలు చెబుతాడు. కానీ విజయవాడ జైలులో ఉన్న లిక్కర్ ముద్దాయిలను మాత్రం కలవలేదు," అని అన్నారు.

**అవినీతికి అడ్డుగోడ జగన్ యాప్:**

"జగన్ పెట్టే యాప్‌లో అపార్ట్మెంట్లలో దాచిన రూ.500 నోట్ల కట్టలు చూపించండి. మార్కెట్‌లో 500 నోటు కనబడడం లేదు, ఎందుకంటే అవన్నీ జగన్ అక్రమ సంపాదనలో భాగంగా కంటైనర్లలో తాడేపల్లి నుంచి ఇడుపులపాయ, అక్కడి నుంచి బెంగుళూరు యలహంక ప్యాలెస్ దాకా తరలించబడ్డాయి," అని మండిపడ్డారు.

**వివేక హత్యపై ప్రశ్నలు:**

"వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిలు ఎవరు? నిన్ను పులివెందులకు తీసుకెళ్లిన డ్రైవర్ ఎలా చనిపోయాడు? నీకు ధైర్యం ఉంటే విజయవాడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం పెట్టి సమాధానం చెప్పు," అంటూ ఉమా సవాల్ విసిరారు.

**రాష్ట్రానికి జగన్ కీడు చేస్తే, చంద్రబాబుతో పునర్నిర్మాణం:**

"చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రతిష్ఠను సింగపూర్ పర్యటనల ద్వారా తిరిగి తీసుకురావడానికి శ్రమిస్తున్నారు. ఆయన కృషికి సింగపూర్ మంత్రులు కూడా మళ్లీ రావాలనుకుంటున్నారు. కానీ వైసీపీ విధ్వంస పాలనతో భయపడి వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి తీసుకురావడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాల్ని తట్టుకోలేక జగన్ విష ప్రచారం చేస్తున్నాడు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"చిన్న పిల్లల స్కూల్ కిట్లకైనా జాలి లేకుండా అవినీతికి పాల్పడ్డ జగన్ రెడ్డి ఇప్పుడు నీతి సూక్తులు చెబుతున్నాడు. కడప జిల్లాలో డబ్బు, బంగారం బిస్కెట్లు మార్చి దేశవ్యాప్తంగా బంగారం ధర పెరిగేలా చేశావు. నీ పాలన వల్లే రాష్ట్రం నేటికీ ఆర్థిక సంక్షోభంలో ఉన్నదంటే అందులో సందేహం లేదు," అని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

# ప్రజా పరిపాలనను జీర్ణించుకోలేకపోతున్న జగన్

**● జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తూనే, ఆర్థిక కష్టాలను అధిగమిస్తున్న చంద్రబాబు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): "అసలు ఎప్పటికీ, ఎవరూ బాగుచేయని విధంగా రాష్ట్రాన్ని నాశనం చేసినా.. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం తిరిగి ఏపీ పునర్నిర్మాణం దిశగా వడివడిగా అడుగులు వేయడాన్ని చూసిన జగన్ అండ్ కో వాటిని జీర్ణించుకోలేకపోతున్నారు. తాము సృష్టించిన ఆర్థికలోటును భర్తీ చేస్తూ, ప్రజలు మెచ్చేలా సంక్షేమ పథకాలు అందిస్తూ, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పెట్టుబడులు సాధించేందుకు, కంపెనీలను ఆకర్షించేందుకు చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుండటాన్ని జగన్ భరించలేకపోతున్నాడు అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకున్న మానసిక రోగం రోజురోజుకీ ఎక్కువైపోతూ, ఆయన ప్రశాంతంగా ఉండలేకపోతున్నాడు. ఆ భరించలేని ప్రవర్తనతోనే చంద్రబాబు గొప్ప సదుద్దేశంతో చేపట్టిన సింగపూర్ పర్యటనపై తన అవినీతి మీడియాలో, వైసీపీ వారితో బురద జల్లిస్తున్నాడు. చంద్రబాబు కృషి ఫలించి, సింగపూర్ పర్యటన ఫలప్రదమై రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ప్రజలు తన కుట్ర రాజకీయాలను నమ్మరన్న దుర్బుద్ధితోనే జగన్ దుష్ప్రచారానికి తెగబడ్డాడు. సింగపూర్ ప్రభుత్వం, ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వ్యాపారదిగ్గజాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు వెల్లడించే అంశాలు, రాష్ట్రంలోని అవకాశాలు, వనరుల వినియోగంపై పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూండటం నిజంగా రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమైతే, జగన్‌కు, వైసీపీకి మాత్రం మింగుడుపడని అంశం." అని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు.

**జగన్‌కు శిరోభారం... వైసీపీకి రాజకీయ సమాధి....**

జగన్ ఎన్ని కుట్రలుచేసినా.. కుయుక్తులు పన్నినా గత ఎన్నికలలో ప్రజలు ఆయన్ని నమ్మలేదు. ఐదేళ్ల రాక్షసపాలనకు అంతంపలికి భారీ మెజారిటీతో కూటమిపార్టీలను గెలిపించి, జగన్‌ను కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. ప్రజలు పచ్చగా ఉంటే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటే చూసి తట్టుకోలేని తన విపరీత మనస్తత్వం తనకే చేటు చేస్తుందని జగన్ గ్రహించలేకపోతున్నాడు. చంద్రబాబు సంకల్పం, పట్టుదల ముందు జగన్ దుర్మార్గపు రాజకీయం నిలవదు. రాష్ట్రాభివృద్ధే తన లక్ష్యంగా.... ప్రజల కష్టాల తొలగింపే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్న చంద్రబాబును ఎవరూ అడ్డుకోలేరు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనతోనే జగన్‌కు ఏకధారగా కన్నీళ్లు వస్తున్నాయి. మిగిలిన నాలుగేళ్లలో చంద్రబాబు చేసే అభివృద్ధి.. ప్రజలకు అందించే విలువైన సంక్షేమంతో జగన్‌కు భరించలేని శిరోభారం, ఆయన పార్టీ రాజకీయంగా సమాధి కావడం తథ్యం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# చేయిచేయి కలుపుదాం.. చేయూతనిద్దాం

**● బంగారు కుటుంబాల జీవితాలను మారుద్దాం**

**● వివిధ అసోసియేషన్లతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో మానవ సంబంధాలను మెరుగుపరిచి, ఆర్థిక అంతరాలను దూరం చేసే మహత్తర కార్యక్రమం పీ-4 అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని చార్టెడ్ అకౌంటెంట్స్, పెట్రోల్ బంకు యజమానులు, హోటల్స్ యజమానుల అసోసియేషన్లతో మంగళవారం విడివిడిగా పీ-4పై సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మంగా రూపకల్పన చేసిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని తెలిపారు. మానవత్వాన్ని మేల్కొలుపుతూ పేద వర్గాలను ఉన్నతంగా తీర్చిదిద్దే ఈ కార్యక్రమం గేమ్ ఛేంజర్ అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మార్గదర్శకులుగా మారి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు ఆర్థికంగా మాత్రమే కాకుండా నైతికంగా మద్దతు ఇవ్వాలని చెప్పారు. విద్య, వైద్య పరంగా అండగా నిలవడం ద్వారా బంగారు కుటుంబాలను మెరుగైన స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా 25 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని, అందరి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీరాం శ్రీకారం

జగ్గయ్యపేట (చైతన్యరథం) : పట్టణంలోని మిట్టగూడెం పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని మిట్టగూడెం ప్రాంతంలో ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... స్థానికులు తాగునీటి సమస్యను తీర్చాలని కోరగా... స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో మాట్లాడి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఇప్పటికే ఆ పనులు ప్రారంభమవగా వాటిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. త్వరలోనే తాగునీటి సమస్యను పరిష్కారిస్తామని శ్రీరాం తాతయ్య వ్యాఖ్యానించారు.



# అభివృద్ధి అజెండాగా సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

**●నాడు వైసీపీ పడగొడితే... నేడు మేం నిలబెడుతున్నాం : ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): పడగొట్టడం అంటే ఏమిటో ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి చూపించారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ ఆరోపించారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం సీఎంగా చంద్రబాబు నిలబెట్టడం అంటే ఏంటో చూపిస్తున్నారని అన్నారు. నిలబెట్టాలన్నా.. నిర్మాణం చేయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం అని మరోసారి సింగపూర్ టూర్ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ క్లారిటీ వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే కాదు.. విదేశాల్లో పడిపోయిన ఆంధ్రప్రదేశ్ బ్రాండును తిరిగి పునరుద్దరించే దిశగా చంద్రబాబు చేపడుతోన్న సింగపూర్ టూర్ విజయవంతంగా నడుస్తోందని పేర్కొన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాల గురించి వాళ్లూ... వీళ్లూ చెప్పడం కాదు.. ఏకంగా సింగపూర్ దేశానికి చెందిన కీలక మంత్రే చెప్పారంటే నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు ఎల్లలు దాటి వెళ్లాయని అర్థమవుతోందన్నారు. సింగపూర్ దేశ వాణిజ్య మంత్రి చేసిన ట్వీట్ చూస్తే.. వైసీపీ విధ్వంస విధానాలు ఏ స్థాయికి వెళ్లాయో అర్థమవుతుందన్నారు."వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటి, వ్యవసాయం, రెన్యువబుల్ ఎనర్జీ, పోర్ట్సు, డిజిటల్ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి సింగపూర్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే కొన్ని కార్యకలాపాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. 2014-19లో ఏపీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించామని, 2019లో ప్రభుత్వం మారాక (వైసీపీ వచ్చాక) ప్రాజెక్టులు రద్దు చేయడంతో వెనక్కి పోయామని, చంద్రబాబునాయుడుపై విశ్వాసంతో ఏపీలో భాగస్వామ్యం కొనసాగించేందుకు మేం మళ్లీ ముందుకు వచ్చాం" టాన్ సీలెంగ్, సింగపూర్ వాణిజ్య శాఖ మంత్రి టాన్సీ లెంగ్ చేసిన ప్రకటనతో క్లారిటీ వచ్చిందన్నారు. కలిసి పని చేస్తామని ఆ దేశ ప్రభుత్వం ప్రకటించడం శుభసూచికమన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసిలను ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామ మాజీ సర్పంచ్ వణుకురు జోజి అనారోగ్యానికి గురికాగా విజయవాడలోని మణిపాల్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. గన్నవరం మండలం అల్లాపురం గ్రామానికి చెందిన దుద్ద నాగేశ్వరరావు విజయవాడలోని అను వైద్యశాలలో చికిత్స పొందుతుండగా వీరిద్దరికీ మెరుగైన వైద్య చికిత్స అందించేందుకుగాను రోగుల కుటుంబ సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్‌ను సంప్రదించారు. సత్వరమే స్పందించిన యార్లగడ్డ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెరొక రూ.2.50 లక్షల సాయం మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రోగుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసిలను ఎమ్మెల్యే వెంకట్రావు అందజేశారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నాం : మంత్రి పార్థసారథి

కైకలూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి వైపు తీసుకువెళుతుంటే ప్రతిపక్ష హోదా లేని వైసీపీ నాయకులు అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కైకలూరులో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి 20 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించా లని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే వైసీపీ పెట్టుబడులను అడ్డుకు నేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి ప్రయత్నాలను ప్రజలు అవగాహన చేసుకుని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# తుమ్మలపెంటలో హోరెత్తిన ఇంటింటికీ టీడీపీ



కావలి, (చైతన్యరథం): మండలం తుమ్మలపెంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలతో కలిసి మంత్రి ఇంటింటికీ తిరిగారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. సుపరిపాలన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.కావలి మండలం తుమ్మలపెంట గ్రామం పట్టపుపాలెంలో ఎన్నార్ఈజీఎస్ కింద 42.6 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు.



# కలువాయిలో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

వెంకటగిరి, (చైతన్యరథం): నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి పంచాయతీలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్యతో కలిసిశాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు. సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీశారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు, ఐటీడీపి నాయకులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# బెస్ట్ పీఎంశ్రీ పాఠశాలగా కలిగిరి మోడల్ స్కూల్

**శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

కలిగిరి, (చైతన్యరథం): కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్‌ను బెస్ట్ పాఠశాలగా ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మోడల్ స్కూల్‌ను బెస్ట్ స్కూల్ కింద మార్చడం పట్ల, హర్షం వ్యక్తం చేస్తూ, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీఎంశ్రీ పాఠశాలలో అంటే ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పథకం కింద ఏర్పాటు చేసిన పాఠశాలలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు, కేంద్రీయ విద్యాలయ సంఘటన నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 14,500 స్కూళ్లను ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 623 పాఠశాలలో ఎంపిక అయ్యాయి అన్నారు. ఈ పాఠశాలల లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడం మరియు వారిలో అభివృద్ధిని పెంపొందించడం, నూతన జాతీయ విద్యా విధానం అందించడం, అన్ని వనరులను సమకూర్చడం, సురక్షితమైన మరియు ఉత్తేజపరిచే అభ్యాస వాతావరణాన్ని కలిగించడం వీటి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో మొత్తం నాలుగు మోడల్ స్కూల్ ఉండగా కలిగిరి మోడల్ స్కూల్ బెస్ట్ పీఎంశ్రీ పాఠశాలగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, కాకి మహేష్, మధు మోహన్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, చీమల తాతయ్య, బి శ్రీనివాసరావు, ఇతర నాయకులు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# ఏపీ పురోభివృద్ధికి వైఎస్సార్‌సీపీ మోకాలడ్డు

**ధ్వజమెత్తిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పురోభివృద్ధికి వైసీపీ అడ్డుగోడగా నిలుస్తూ, కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా పూర్తిగా దివాళా దిశలో నడిపి, పారిశ్రామికాభివృద్ధికి నోచుకోకుండా చేసిన ఘనత వైసీపీకే దక్కుతోందని మంత్రి తీవ్రంగా దుయ్యబట్టారు.. పెట్టుబడుల రాకతో యువతకు ఉద్యోగ అవకాశాలు, సామాన్య ప్రజలకు ఉపాధి దొరుకుతుందనే కనీస స్పృహ లేకుండా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బకొట్టారని మంత్రి మండిపడ్డారు.. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నాయకత్వంలో నేడు ఆంధ్రప్రదేశ్ కు అంతర్జాతీయ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో.. ఇవి సాకారం అయితే తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందనే తీవ్ర ఆందోళనకు జగన్ మోహన్ రెడ్డి అండ్ కో గురవుతున్నారని విమర్శించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పారిశ్రామిక సంస్థలు, కంపెనీలకు అర్హతకు మించి అదనపు రాయితీలంటూ తమ కరపత్రికలో అసత్య కథనాలు వండి వారుస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి పారిశ్రామికంగా గాడిన పెట్టేందుకు ఇప్పటికే పలు రంగాల్లో కీలక పాలసీలను తీసుకువచ్చి, అంతర్జాతీయంగా ఆయా కంపెనీలను ఆకర్షించే దిశలో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.. దీంతో గ్లోబల్ గా గుర్తింపు పొందిన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, రెన్యూ, మిట్టల్, ఎన్ఎస్ఆర్ వంటి ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో దాదాపుగా రూ. 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపాయని పేర్కొన్నారు. ఈ కంపెనీలన్నీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, ఆయా పరిశ్రమలు తమ కార్యాకలాపాలను ప్రారంభిస్తే, వైసీపీ, జగన్ మోహన్ రెడ్డి మనుగడకు ప్రమాదమని గుర్తించి.. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ను అంతర్జాతీయంగా దెబ్బతినేలా, నిస్సిగ్గుగా విమర్శలకు పాల్పడుతున్నారు. 2014-19 మధ్య కూడా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, యూకే, దావోస్, జపాన్ వంటి దేశాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు స్వయంగా పర్యటించి దాదాపు రూ. 65,327 కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చి 14.7 % వాటాతో ఎఫ్ డీ ఐ ల్లో దేశంలోనే రెండో స్థానంలో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబునాయుడుదే.. నాడు చంద్రబాబు బ్రాండ్ తో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్సీఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, లులూ గ్రూప్, బిఆర్ షెట్టి గ్రూప్, ఎపీపీ పేపర్ పరిశ్రమ, 17 కియా అనుబంధ సంస్థలు, అశోక్ లేల్యాండ్, అమర్ రాజా బ్యాటరీస్ వంటి సంస్థలు వస్తే.. వాటిల్లో మెజార్టీ కంపెనీలను నాటి వైసీపీ అరాచక ప్రభుత్వం భయపెట్టి రాష్ట్రం నుంచి తరిమేసింది.. ఐదేళ్ల జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల విదేశాల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం కాస్తా.. రూ.6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరింది. ముఖ్యమంత్రిగా నాడు జగన్ మోహన్ రెడ్డి దావోస్ వంటి పర్యటనలకు పెట్టుబడుల కోసం వెళుతున్నామని ప్రజలను నమ్మబలికి... ప్రజా ధనంతో ఫ్యామిలీ టూర్ లకు వెళ్లిన దౌర్భగ్య పరిస్థితి... నేడు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలకు మినహా మరే ఇతర సంస్థలకు ఎకరా రూ.99 పైసలకే ఇవ్వలేదు, కానీ రాష్ట్రానికి వస్తున్న సంస్థలపై ఒక వ్యూహం ప్రకారం వైసీపీ నేతలు బురద జల్లుతూ, ఆయా కంపెనీలకు భూకేటాయింపులపై దుష్ప్రచారం చేస్తున్నారు. నేడు పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఇనుమడింపజేయడమే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ ఆధ్వర్యంలోని బృందం సింగపూర్ పర్యటనకు శ్రీకారం చుట్టింది.. ముఖ్యంగా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనువైన వాతావరణాన్ని, వనరులను గురించి పారిశ్రామికవేత్తలకు వివరించేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడనుంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దావోస్ లో ని వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు హాజరై అనేక దిగ్గజ కంపెనీలతో ప్రత్యేక సమావేశం అయిన కారణంగా ఆర్సెలార్ మిట్టల్, హెచ్ఈఎల్, రెన్యూ పవర్, గూగుల్ క్రౌడ్, పెట్రోనస్, సిస్కో వంటి కంపెనీలు నేడు రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. ఇటువంటి సుస్థిర, నమ్మకమైన, బలమైన ప్రభుత్వం సుధీర్ఘకాలం పాటు కొనసాగితే, రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ఉద్యోగ, ఉపాధి అవకాశాల వెల్లువగా మారుతుందని చెప్పడంలో ఎంతమాత్రం సందేహం లేదన్నారు.

## పెద్దారవీడులో ఇంటింటికీ టీడీపీ

పెద్దారవీడు, (చైతన్యరథం): మండలం సుంకేసుల గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**మున్సిపాలిటీ అధికారులతో సమీక్షించిన మంత్రి సవిత, విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలని పిలుపు**

పెనుకొండ, (చైతన్యరథం): మున్సిపాలిటీ అధికారులు అంకిత భావంతో పని చేయాలని మంత్రి సవితమ్మ తెలిపారు. పట్టణంలో క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా పట్టణ పరిధిలో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను తెలియజేయాల్సిన బాధ్యత ఉద్యోగులకు, ఉందని తెలిపారు. ఏదైనా పని నిమిత్తం కార్యాలయంకు వెళితే అక్కడ ఉద్యోగులు పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఎవరికైనా పనిచేయడం ఇష్టం లేకపోతే విధుల నుంచి తప్పుకోవాలని, అలాకాకుండా ప్రజలు వచ్చినప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తప్పకుండా అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి సవితమ్మ హెచ్చరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్



రావు ఎంపీడీవో నరేష్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

**జుర్రేడువాగు డ్రైనేజీ పనుల పరిశీలనలో మంత్రి బీసీ జనార్ధన్**

బనగానపల్లె, (చైతన్యరథం): జుర్రేరు వాగు సమీపంలో డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. నేడు బనగానపల్లె పట్టణంలో జుర్రేరు వాగు సమీపంలో బంగారమ్మ తోట దగ్గర నిర్మిస్తోన్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. బంగారమ్మ తోట దగ్గర డ్రైనేజీ అభివృద్ధి పనులను అధికారులుతో కలిసి పర్యవేక్షించి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డ్రైనేజీ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బంగారమ్మ తోట వద్ద.. 2 వీధుల్లో మౌలిక సదుపాయాలు లేవంటూ స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను విని, వాటి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని, కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఆయా కాలనీల్లో తక్షణమే విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల పాలిట శనిగొట్టు జగన్

**కొత్త నిర్మాణాలు గాలికొదిలేసి, పాతభవనాలకు రంగులతో సరిపెట్టిన వైసీపీ, బీసీ హాస్టళ్లన్నీ ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో నిర్మించినవే, బుక్కట్నంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన మంత్రి సవిత, పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే సిందూరరెడ్డి**

పుట్టపర్తి, (చైతన్యరథం): గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, విద్యార్థుల పాలిట జగన్ రెడ్డి శాపంగా మారారని జగన్ పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అన్నారు.. పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారితో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడి తప్పాయన్నారు. ముఖ్యంగా బీసీ హాస్టళ్ల నిర్వహణ గాలి కొదిలేశారన్నారు. బీసీ హాస్టల్లో మరమ్మతులకు కూడా నిధుల ఇవ్వలేని అసమర్థ జగన్ పాలన వల్ల వల్ల పాడైపోయిన కుళాయిలను, బల్బులను కూడా మార్చలేని దుస్థితి నెలకొందన్నారు. గడిచిన అయిదేళ్లలో జగన్ అన్ని వ్యవస్థల మాదిరిగానే బీసీ హాస్టళ్లనూ నిర్వీర్యం చేశారన్నారు. గత ప్రభుత్వం భవనాలపై రంగులు వేయడంపైనే దృష్టి పెట్టారన్నారు. కొత్త భవన నిర్మాణాలు చేపట్టలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ విద్యార్థులకు పెద్దపీట వేసిందని అధికారంలోకి వచ్చిన ఏడాది లొనే అన్ని బీసీ హాస్టల్లకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతోనే భోజనం వసతి కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంపీ నిధులతోనూ ,మరియు సిఎస్సార్ నిధులతో హాస్టళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హాస్టల్లో ఇన్వర్టర్ ను కూడా ఏర్పాటు చేశామని, విద్యార్థులకు దుప్పట్లు, వంట సామాగ్రి నాణ్యతమైన కిట్లను అందజేశామన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పేరిట 13,000 రూపాయలు అందజేశామన్నారు. అన్ని బాలికల హాస్టల్ లోనూ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో మరిన్ని బీసీ హాస్టల్ ను ఏర్పాటు చేస్తామని తెలియచేసిన మంత్రి సవిత గారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# రాఘవేంద్రునికి రికార్డు స్థాయి ఆదాయం

**హుండీ లెక్కించిన నిర్వాహకులు**

మంత్రాలయం, (చైతన్యరథం): కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి మఠానికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. జూలై నెలకు సంబంధించి రికార్డు స్థాయిలో రూ.5,40,06,555 ఆదాయం సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు తెలిపారు. మంత్రాలయంలోని శ్రీమఠం ప్రాకారంలో ఉన్న రాజ్యాంగణ భవనంలో జూన్ నెల చివరి నుంచి జులై 28 వరకు 35 రోజుల హుండీ లెక్కింపును చేపట్టారు. 35 రోజులకు రూ.5.46కోట్ల నగదు, 127 గ్రాములు బంగారం, 1,820 గ్రాముల వెండి కానుకల రూపంలో సమకూరినట్లు తెలిపారు. శ్రీమఠం ఏఏవో. మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్.కె. శ్రీనివాస రావు, వెంకటేష్ జోషి ఆధ్వర్యంలో లెక్కింపు కొనసాగింది. రాఘమేద్ర స్వామి మఠం చరిత్రలో రూ. 5 కోట్లకు పైగా రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరడం ఇదే తొలిసారని మేనేజర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.


# కాల్‌మనీ గ్యాంగులపై కఠిన చర్యలు

**ఏ పార్టీ వారైనా, ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందే.. ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, (చైతన్యరథం): కాల్ మనీ గ్యాంగులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఇటీవల కాల్ మనీ గ్యాంగ్ దాడికి గురైన పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన రమణ కుటుంబాన్ని శ్రీరామ్ పరామర్శించారు.



మంగళవారం నేరుగా వారి ఇంటికి వెళ్లి అసలు ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. అప్పు ఎంత తీసుకున్నారు ఎవరి వద్ద తీసుకున్నారు వడ్డీ ఎంత ఇలాంటి వాటిపై ఆరా తీశారు. గతంలో కూడా ఇలానే దాడులు జరిగాయని రమణతోపాటు ఆయన భార్య భారతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు ఉన్నారు.. మహిళలు ఉన్నారని చూడకుండా దాడి చేశారని వాపోయారు. అయితే ఇలాంటి వేధింపులపై మీరు ముందే ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేదని శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో కాల్ మనీ గ్యాంగుల బాధితులు ఎవరైనా ఉంటే... ధైర్యంగా ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఇలాంటివారు ఏ పార్టీలో ఉన్నా సరే ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ బాధితుల పక్షాన అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు ఇలాంటి ప్రైవేట్ అప్పుల జోలికి వెళ్ళవద్దన్నారు. వారి వేధింపులు తట్టుకోలేక క్షణికావేశంతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పోలీసుల ద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని శ్రీరామ్ అన్నారు.



**ఓడి చెరువు మండలం అల్లాపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు శివారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

# ఉగ్రవాదుల అంతానికి ఎంతదూరమైనా వెళ్తాం

## - సిందూర్, మహాదేవ్ ఆపరేషన్లకు ప్రధాని మోదీ మద్దతు



ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి హోంమంత్రి అమిత్ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్, ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్లు కీలక పాత్ర పోషించాయని స్పష్టం చేశారు. వీటి గురించి హోంమంత్రి సుదీర్ఘ వివరణ ఇచ్చారని అన్నారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారంటూ ట్వీట్ చేశారు. అంతకుముందు ఇదే అంశంపై లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. అసలు దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడం వల్ల ఆ అవకాశం చేజారిపోయిందన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తు చేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అమిత్ షా పేర్కొన్నారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత స్థానాన్ని పొందకపోవడానికి కూడా నెహ్రూనే కారణమన్నారు. ఆయన నిర్ణయాల వల్లే మనకు ఇంకా స్థానం దక్కలేదని దుయ్యబట్టారు. యూఎన్ఎస్సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని.. మోదీ ప్రభుత్వమని అమిత్ షా ఉద్ఘాటించారు. ఉగ్రవాదులను అంతమొందించడానికి ఎంతదూరమైనా వెళ్తామని షా హెచ్చరించారు.

# జాతీయ కాంగ్రెస్‌లో మరో దుమారం

### అనుకూలంగా మాట్లాడొద్దని దరూర్‌పై అధిష్టానం వత్తిడి



ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో మంగళవారం జరిగిన చర్చ నేపథ్యంలో ముందురోజు కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. చర్చల్లో కాంగ్రెస్ నేతలు శశిథరూర్, మనీశ్ తివారీలను పార్టీ దూరం పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తివారీ ఓ నర్మగర్భ వ్యాఖ్యల పోస్టు పెట్టారు. అందులో తాను భారత్ వైపే మాట్లాడతానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచదేశాలకు వివరించడానికి వెళ్లిన అఖిలపక్ష బృందంలో థరూర్, తివారీ ఉన్నారు.. ఈ ఆపరేషన్‌పై జరిగే చర్చలో తమను ఎందుకు దూరం పెట్టారనే దానిపై ఓ వార్తా సంస్థ రాసిన కథనాన్ని తివారీ ఎక్స్‌లో పంచుకున్నారు. దానికి పూరబ్ ఔర్ పశ్చిమ్ అనే బాలీవుడ్ సినిమాలోని దేశభక్తి గీతంలో కొన్ని వ్యాఖ్యలను జోడించారు. ఒక భారతీయుడిగా తాను దేశ వైభవాన్నే కోరుకుంటాననేది దాని అర్థం. దీనికి ముందు చర్చల్లో తాను మాట్లాడేందుకు. అవకాశం ఇవ్వాలని తివారీ పార్టీకి అభ్యర్థన కూడా పంపారని పార్టీ వర్గాలు ఓ వార్తా సంస్థకు తెలిపాయి. ఇక, ఆపరేషన్‌పై జరిగే చర్చల్లో థరూర్ ఉండాలని కాంగ్రెస్ కోరిందని.. అయితే. పార్టీ చెప్పినవిధంగా మాట్లాడాలని కోరినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కానీ, దీనికి ఆయన నిరాకరించినట్లు సమాచారం. దీనిపై విలేకరులు ప్రశ్నించగా.. మౌనవ్రతం, మౌనవ్రతం అంటూ థరూర్ బదులిచ్చారు.

# భారీగా ఓట్లు తొలగిస్తే జోక్యం తప్పదు

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ విషయంలో వెరిఫికేషన్ పత్రాల్లో ఆధార్, ఓటర్ ఐడీ కార్డులను చేర్చకపోవడంపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) విషయంలో ఎన్నికల సంఘానికి రాజ్యాంగ అధికారం ఉందని తేల్చింది. అది చట్ట ప్రకారం పని చేస్తుందని వ్యాఖ్యానించింది. అయితే.. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణపై దాఖలైన పిటిషన్లను వచ్చేనెల 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. త్వరలో ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటర్ల జాబితా నుంచి అనేక మంది ఓటర్లను తొలగించారని.. దీనివల్ల వారంతా తమ ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై స్పందిస్తూ సుప్రీం ఓటరు జాబితాల్లో ఏదైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్లకు సూచించింది. వారు భయపడుతున్నట్లు జరిగితే వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ అంశాలపై వచ్చే 8వ తేదీలోగా పిటిషనర్లు తమ లిఖితపూర్వక సమర్పణలను దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది. త్వరలో బిహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఓటర్ల సంతకాలను ఫోర్జరీ చేసి, వారి సమ్మతి లేకుండానే ఆన్‌లైన్లో సమర్పించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సవరణను నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగానే బిహార్‌లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ నిలిపివేతకు మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరుతూ పలువురు సుప్రీంలో పిటిషన్ వేశారు. అయితే దీనిపై ప్రస్తుతం స్టే ఇవ్వలేమని సోమవారం ధర్మాసనం పిటిషనర్లకు స్పష్టం చేసింది.

# మంచితనానికి జైలు శిక్ష

### మధ్యప్రదేశ్‌లో ఓ సామాన్యుడికి చేదు అనుభవం



కొన్నిసార్లు మంచి చేసేందుకు ప్రయత్నించినా కథ అడ్డం తిరిగి మనమే వివాదాల్లో చిక్కుకోవాల్సి వస్తుంది. చివరికి ముద్దాయిగా తేలిన సందర్భాలూ ఉంటాయి. సరిగ్గా ఇలాంటి అనుభవమే మధ్యప్రదేశ్‌లోని ఓ సామాన్యుడికి ఎదురైంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను ఆస్పత్రిలో చేర్చి.. 13 నెలలు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. భోపాల్లోని ఆదర్శనగర్‌కు చెందిన రాజేశ్ విశ్వకర్మ ఓ సాధారణ దినసరి కూలీ కాగా స్థానిక మురికివాడలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కుటుంబంతో జీవనం సాగించేవాడు. గతేడాది జూన్‌లో తన పొరుగింటి మహిళ అనారోగ్యానికి గురవ్వడంతో దగ్గరలోని ఆస్పత్రిలో చేర్చాడు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు రాజేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. కాస్త బెరుకుగా సమాధానాలు చెప్పడంతో అతడే చంపేసి ఉంటాడని భావించి అరెస్టు చేశారు. అక్కడికి 9 రోజుల వరకు కనీసం కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదు. పేదవాడు కావడంతో అతడి తరపున వాదించేందుకు లాయర్లెవరూ ముందుకు రాలేదు. దీంతో న్యాయస్థానం ఈ కేసును ప్రభుత్వ న్యాయవాదికి అప్పగించింది. రాజేశ్ను కలిసి జరిగిన విషయం చెప్పాలని ఆయన కోరగా.. తన తప్పేమీ లేదని, ఆరోగ్యం బాగోలేకపోడంతోనే ఆమెను ఆస్పత్రిలో చేర్చానని వివరించాడు. మరోవైపు మెడికల్ రిపోర్టుల్లోనూ అనారోగ్యంతోనే మృతి చెందినట్లు ఉండటాన్ని గుర్తించిన లాయరు పోస్టుమార్టం రిపోర్టులో గొంతుకోసి చంపినట్లు ఎలా వచ్చిందో అర్థం కాలేదు. దీనిపై పోలీసులను లోతుగా ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది. పోలీసులు, పోస్టుమార్టం సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగినట్లు గుర్తించిన లాయర్.. ఇదే విషయాన్ని కోర్టుకు ఆధారాలతో సహా సమర్పించారు. రాజేశ్‌ను నిరపరాధిగా గుర్తించిన న్యాయస్థానం అతడిని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. అయితే, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత తన జీవితం మరింత దుర్భరంగా తయారైందని రాజేశ్ వాపోతున్నాడు. తన కుటుంబం రోడ్డున పడిందని, 13 నెలల క్రితం పోలీసులు ఇంటికి తాళం వేయడంతో.. అప్పటి నుంచి అద్దె చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నాడు. మరోవైపు జైలుకెళ్లి వచ్చానన్న కారణంతో తనకు ఎవరూ పని ఇవ్వడం లేదన్నాడు. దీంతో కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కావడం లేదని వాపోతున్నాడు.

# ప్రేమికుడిని చితకబాదిన గ్రామస్తులు

### ప్రేయసిని కలవడానికి వెళితే దొంగని వెంటాడారు



ప్రేయసిని కలవడానికి వెళ్లిన ప్రియుడిని డ్రోన్ దొంగ అనే అనుమానంతో గ్రామస్థులు చితకబాదిన ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లోని హాపూర్‌లో చోటుచేసుకుంది. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని మోహాలో ఓ డ్రోన్ దృశ్యం, దొంగతనాల వదంతులకి తెరలేపింది. దొంగతనానికి ముందు కొందరు దుండగులు డ్రోన్ల సహాయంతో గాలించి అనంతరం దొంగ తనాలు చేస్తున్నారని గత కొద్ది రోజులుగా ఆ ప్రాంతంలో వార్తలు హల్చల్ చేయడం మొదలు పెట్టాయి. దీంతో గ్రామస్తులు అర్థరాత్రి గస్తీ కాయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు తన ఇద్దరు స్నేహితులతో అనుమానాస్పదంగా తిరుగుతుండటాన్ని గమనించారు. వారి వివరాలను ఆరా తీస్తుండగా, స్నేహితులు పరారవడంతో యువకుడిని పట్టుకుని చితకబాదారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వివాహమైన తన ప్రియురాలిని కలవడానికి యువకుడు ఇద్దరు మిత్రులతో కలిసి హాపూర్ గ్రామానికి వెళ్లాడు. అక్కడ తిరుగుతూ అనుమానంగా కనిపించడంతో డ్రోన్ల ద్వారా ఇళ్లను తనిఖీ చేసి దొంగ తనాలకి చేసేందుకు వచ్చారనే అనుమానంతో గ్రామస్థులంతా ఏకమై వారిని చితకబాదారు. దీంతో ప్రేమికుడితో ఉన్న స్నేహితులిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని నిందితుడితో పాటు, గ్రామస్థులను ప్రశ్నించారు. గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడి నుంచి సరైన సమాధానం రాకపోవడంతోనే దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. అనంతరం పోలీసులు ఆ యువకుడిని తీసుకెళ్లి విచారించగా అసలు విషయం బయటపడింది. వివాహమైన తన ప్రేయసిని అర్థరాత్రి కలిస్తే ఎవరికీ ఏ అనుమానం రాదనే ఉద్దేశంతో గ్రామానికి వచ్చినట్లు నిందితుడు తెలిపాడని పోలీసులు వెల్లడించారు. అలాగే నిందితులు డ్రోన్స్ ఉపయోగించినట్లు ఆధారాలు లేవని కూడా తెలిపారు.

# వరుస పరీక్షల్లో రాటుదేలిన ప్రళయ్

### క్షిపణి రంగంలో డీఆర్‌డీవో జయకేతనం



భారత రక్షణరంగ పరిశోధన సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణిని వరుసగా పరీక్షించారు. ఒడిశాలోని అబ్దుల్ కలామ్ ద్వీపంలో 28, 29 తేదీల్లో నిర్వహించిన టెస్టులు విజయవంతమయ్యాయి. ఈ క్షిపణి అత్యధిక, అత్యల్ప రేంజిని అంచనా వేయడానికి యూజర్ ఎవల్యూషన్ ట్రయల్స్‌ను నిర్వహించారు. డీఆర్డీవో ప్రకారం రెండు టెస్ట్‌లో ఈ క్షిపణి అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించింది. అంతేకాదు.. అన్ని ప్రమాణాలను ప్రళయ్ అందుకొందని అధికారులు వెల్లడించారు. దీంతో ఇది వినియోగానికి సిద్ధంగా ఉందని తేలినట్లయింది. ప్రళయ్ స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి యుద్ధ రంగాల్లో నేరుగా వినియోగించేందుకు వీలుగా దీనిని తయారుచేశారు. భారత వాయుసేన, సైన్యం అవసరాలకు తగినట్లు దీనిని తీర్చిదిద్దారు. ఇది 150 నుంచి 500 కిలోమీటర్లలోపు లక్ష్యాలను ఛేదించగలదు. 350 నుంచి 700 కిలోల వార్హెడ్ను మోసుకెళ్లగలదు. శత్రువుల కమాండ్ సెంటర్లు, లాజిస్టిక్స్ హబ్లు ఇది లక్ష్యంగా చేసుకోగలదు. వాహనాలపై ఉంచి దీన్ని ఎక్కడికంటే అక్కడికి తరలించి మోహరించవచ్చు.

# దుర్భర స్థితిలో గాజా!

## 21 నెలలుగా ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధం.. - 60వేలు దాటిన మరణాలు



ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ యుద్ధం సాగించిన గాజ దుర్భర స్థితిలో ఉంది. ఒకవైపు భీకర దాడులు.. మరోవైపు ఆకలి కేకలతో గాజా దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటోంది. గత 21 నెలలుగా సాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో స్థానికంగా మృతుల సంఖ్య 60 వేలు దాటింది. మరో 1.45 లక్షలమంది గాయపడ్డారని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని పేర్కొంది. గత 24 గంటల్లోనే 113మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 637మంది గాయపడ్డారని తెలిపింది. అయితే, మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు.

**‘అత్యంత దారుణమైన కరవు’..**

ఆహార సంక్షోభంతో కొంతకాలంగా గాజా పౌరుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆకలి బాధతో జీవన్మరణ పోరాటం చేస్తున్నారు. స్థానికంగా అత్యంత దారుణమైన కరవు పరిస్థితి నెలకొందని, తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున మరణాలు సంభవించే అవకాశం ఉందని ఐరాస సహకారంతో రూపొందిన ‘ఐపీసీ’ నివేదిక అంచనా వేసింది. “మే- జూలై మధ్యకాలంలో తీవ్ర ఆకలిని ఎదుర్కొంటున్న కుటుంబాల సంఖ్య రెట్టింపు అయ్యింది. గాజా సిటీలో పోషకాహార లోపం రేటు మేలో 4.4 శాతంగా ఉండగా.. జులైనాటికి ఏకంగా 16.5 శాతానికి పెరిగింది. గర్భిణులు, బాలింతల్లో ఐదింట రెండొంతుల మంది జూన్‌లో తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడ్డారు” అని పేర్కొంది.

అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతుండటంతో ఇజ్రాయెల్ ఇటీవల ఆంక్షలను కాస్త సడలించింది. అయినప్పటికీ.. పరిస్థితిలో పెద్దగా మార్పులేదని ఐరాస ప్రతినిధులు, పాలస్తీనీయన్లు తెలిపారు. గాజాలోకి ఎన్ని సహాయ ట్రక్కులు ప్రవేశించవచ్చనే దానిపై ఎటువంటి పరిమితి లేదని ఇజ్రాయెల్ చెబుతుండగా.. స్థానికంగా కరవు పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఈ చర్యలు సరిపోవని ఐరాస సంస్థలు, సహాయ బృందాలు చెబుతున్నాయి.

# మళ్లీ.. విరుచుకుపడిన రష్యా

## ఉక్రెయిన్ జైలుపై వైమానిక దాడి - 17మంది ఖైదీలు దుర్మరణం

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య పోరు ఆగేలా లేదు. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ దేశంలోని జైలుపై మాస్కో వైమానిక దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. ఈ దాడిలో 17మంది ప్రాణాలు కోల్పోగా.. 80మంది గాయపడినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతంలోని జైలుపై దాడి జరిగినట్టు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్స్కాలోని మరో కాలనీపైనా దాడుల ప్రభావం కన్పించిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో 17మంది చనిపోగా.. 42 మంది ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. సిబ్బందిలో ఒకరితోపాటు మరికొందరు గాయపడ్డారని తెలిపారు. జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరో మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిందని, ప్రసూతి ఆస్పత్రితో సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఖైదీలు ఎవరూ జైలునుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కీవ్ అధికారులు పేర్కొన్నారు. జైళ్లవంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. ఇక, రష్యా ప్రయోగించిన వాటిల్లో 32 డ్రోన్లను అడ్డుకున్నామని ఆ దేశ వైమానిక దళం తెలిపింది. రష్యా- ఉక్రెయిన్ల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతుంది. ఇటీవల పరస్పరం డ్రోన్ల దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపి శాంతి నెలకొల్పేందుకు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా శాంతిచర్చలకు వచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇటీవల 50 రోజులు గడువిచ్చారు. తాజాగా ఆ గడువును కూడా ఆయన కుదించారు. మరో 10-12 రోజుల్లో శాంతిచర్చలు కొలిక్కి రాకపోతే ఆ దేశంపై ఆంక్షలు, సుంకాలు మరింత పెంచుతానని హెచ్చరించారు.

# చైనాను ముంచెత్తిన వరద!

## భారీ నష్టం సంభవించిందన్న ప్రధాని క్వియాంగ్



చైనాను భారీ వరదలు ముంచెత్తడంతో బీజింగ్‌లో 34మంది ప్రాణాలు కోల్పోయారు. 80వేలమంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయినట్టు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈక్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందినవారే 17వేలమంది ఉన్నారు. లువాన్పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొంతమంది ప్రజలు అక్కడే చిక్కుకుపోయారు. నదుల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో దిగువన ఉండే ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు హెచ్చరించారు.

పెద్దఎత్తున కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు దెబ్బతినడంతో.. పలు ప్రాంతాలు చీకటిమయమయ్యాయి. హెబీలోని లువాన్పింగ్ కౌంటీ సరిహద్దుల్లో పలు కార్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ భారీ వర్షాలు, వరదలు తీవ్రమైన నష్టాన్ని కలిగించాయని చైనా ప్రధానమంత్రి లి క్వియాంగ్ పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# రోజు గడవకుండానే..!

- కాల్పుల విరమణలో ఉల్లంఘనలు
- థాయ్ -కంబోడియాల మధ్య ఉద్రిక్తత



థాయ్‌లాండ్ -కంబోడియాల మధ్య మరోసారి ఘర్షణ చెలరేగే పరిస్థితి తలెత్తింది. ఇరుదేశాల మధ్య ఒప్పందం జరిగి 24 గంటలైనా పూర్తికాక ముందే కవ్వింపు చర్యలు మొదలయ్యాయి. కంబోడియా దళాలు ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టు థాయ్‌లాండ్ ఆరోపించింది. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ఐదు రోజులపాటు జరిగిన సైనిక ఘర్షణల్లో 33మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది ప్రజలు నిర్వాసితులయ్యారు. సోమవారం నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమలు మొదలైనా ఆదిలోనే మళ్లీ సమస్యలు తలెత్తాయి. అర్ధరాత్రి నుంచి తాము కాల్పులు జరపడం ఆపేశామని థాయ్ మిలిటరీ చెబుతోంది. కానీ, కంబోడియా పక్షంనుంచి మాత్రం కాల్పులు ఆగలేదని ఆరోపించింది. సరిహద్దు వెంట చాలా ప్రదేశాల్లో రాత్రి మొత్తం కాల్పులు జరిగినట్టు వెల్లడించింది. వీటికి తగినస్థాయిలో థాయ్‌నుంచీ ప్రతిస్పందనలు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని థాయ్ ప్రతినిధి వింథాయ్ సువారే వెల్లడించారు. మరోవైపు కంబోడియా రక్షణ మంత్రి ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ.. కాల్పుల విరమణ మొదలైనప్పటినుంచి ఇరుపక్షాల నుంచి ఎక్కడా సాయుధ ఘర్షణలు చోటుచేసుకోలేదని వివరణ ఇచ్చారు. ఇక కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా జరగాల్సిన స్థానిక కమాండర్ల సమావేశం కూడా రెండుసార్లు వాయిదా పడటం గమనార్హం.

సోమవారం థాయ్‌లాండ్ -కంబోడియాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. కంబో డియా ప్రధాని హున్మానేట్, థాయ్ తాత్కాలిక ప్రధాని పుమామ్ వెచాయచాయ్లు షరతుల్లేని తక్షణం పరస్పర దాడులను ఆపేసేలా అంగీకరిం చారు. ఈ విషయాన్ని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సోమవారం పుత్రజయలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. “సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల సైనికాధికారులు సమావేశాలు నిర్వహిస్తారు. కాల్పుల విరమణను అమలుచేసి, శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు మలేసియా, థాయ్, కంబోడియాల విదేశాంగ, రక్షణశాఖలు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి” అని అన్వర్ వెల్లడించారు. చర్చల అనంతరం జరిగిన విలేకరుల సమావేశాన్ని థాయ్- కంబోడియా నేతలు కరచాలనంతో ముగించారు. రెండు గంటలకుపైగా జరిగిన ఈ చర్చలకు చైనా, అమెరికా రాయబారులు హాజరయ్యారు.

# కాక్‌పిట్‌లోనే చేతులకు బేడీలు

**లైంగిక వేధింపుల అభియోగాలపై భారత సంతతి కోపైలెట్ అరెస్ట్**

చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడన్న అభియోగాలపై భారత సంతతికి చెందిన కోపైలట్ రుస్తుం భగ్వాగర్ అమెరికాలో అరెస్టయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో అతడిని కాక్‌పిట్ నుంచే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వర్తిస్తోన్న అతడిపై దారుణ అభియోగాలే ఉన్నాయి. డెల్టా సంస్థకు చెందిన బోయింగ్ విమానం మిన్నియాపోలిస్ నుంచి బయల్దేరి, శాన్‌ఫ్రాన్సిస్కోలో ల్యాండ్ అయింది. అది దిగిన పది నిమిషాల వ్యవధిలోనే పోలీసులు కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి కోపైలట్ భగ్వాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. “వేర్వేరు సంస్థలకు చెందిన దుస్తులు ధరించిన అధికారులు తుపాకులతో లోపలికి వచ్చారు. అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారు” అని ఓ ప్రయాణికుడు మీడియాకు వెల్లడించారు. ఈ అరెస్టుతో భగ్వాగర్ షాక్‌కు గురయ్యాడు. దీని గురించి తనకు ముందుగా తెలియదని చెప్పాడు. అతడు తప్పించుకునే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఈ ప్రక్రియనంతా గోప్యంగా నిర్వహించారు. భగ్వాగర్.. చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలపై ఈ ఏడాది ఏప్రిల్ నుంచి విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆదివారం అతడిని అరెస్టు చేశారు. దీనిపై డెల్టా సంస్థ స్పందించింది. “అనైతిక ప్రవర్తనను మా సంస్థ ఏమాత్రం సహించదు. అతడిపై వచ్చిన అభియోగాలు మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. మేం అతడిని సస్పెండ్ చేస్తున్నాం” అని వెల్లడించింది.

# ఆసియా కప్‌లో.. దాయాదులు తలపడాల్సిందే

## - భారత్, పాకిస్థాన్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేనట్లే

ఆసియా కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌ను భారత్ ఆడక తప్పేట్లు లేదు. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో భారత్, పాకిస్థాన్ల మధ్య మ్యాచ్ జరగనుంది. అయితే ఈ షెడ్యూలు విడుదలైన తర్వాత నుంచి సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో టీమ్ ఇండియా.. ఆ దేశంతో క్రికెట్ మ్యాచ్ ఆడకూడదంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశీయంగా ఎంత వ్యతిరేకత వచ్చినా ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఆసియా కప్‌లో మొత్తంగా టీమ్ ఇండియా గరిష్టంగా మూడుసార్లు పాకిస్థాన్‌తో తలపడే అవకాశం ఉంది. ఇది ద్వైపాక్షిక పోటీ కాదు. బహుళ దేశాలు పాల్గొనే టోర్నమెంట్‌లో భాగంగా జరిగే మ్యాచ్. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లను భారత్ బహిష్కరిస్తే, ఆ జట్టుకు భారీ ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి ఆ ఆలోచన సరికాదని అధికారిక



వర్గాలు అంటున్నాయి. అలాగే ఈ విషయమై క్రీడా మంత్రిత్వశాఖ అధికారులు కూడా స్పందించారు. ప్రస్తుతానికి, జాతీయ క్రీడా పాలన బిల్లు ఇంకా ఆమోదం పొందలేదు. కాబట్టి.. బీసీసీఐ క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదు. అయితే బీసీసీఐ ప్రజల మనోభావాల మీద ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం అని వారు అన్నారు. అయితే పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక క్రీడా సంబంధాలకు మాత్రం తావులేదని క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను పూర్తిగా బహిష్కరించాలని పిలుపునిచ్చిన ప్రముఖులలో డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) కేజీఎస్ ధిల్లాన్ ఒకరు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మాత్రం ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, క్రీడలు కొనసాగాలని పేర్కొన్నారు.

2008 ముంబయి ఉగ్రదాడుల వెనక పాకిస్థాన్ హస్తం ఉన్న నేపథ్యంలో.. అప్పటినుంచి భారత్ ఆ దేశంతో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పాల్గొనడం లేదు. కానీ వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ ఈవెంట్లలో ఇరు దేశాల జట్లు తటస్థ వేదికల మీదే తలపడుతున్నాయి.

## బలంగానే బ్యాటింగ్.. బౌలింగ్ మెరుగుపడాలి



టెండూల్కర్– అండర్సన్ ట్రోఫీలో భాగంగా ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న భారత్ జట్టులో బ్యాటింగ్ విభాగం అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్ విషయంలో మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందని టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్య రహానే అన్నాడు. టీమ్ ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే భారత్ 2–2తో సిరీస్ డ్రా చేసుకోగలుగుతుంది. టీమిండియా ప్రస్తుతం 1–2తో వెనుకబడిఉన్న సంగతి తెలిసిందే. కీలకమైన ఐదో టెస్ట్‌కు ముందు అజింక్య రహానే టీమ్ ఇండియా లోపాలను సవరించుకోవాలని కీలకమైన సూచనలు చేశాడు. భారత జట్టు బౌలింగ్ దళమే సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానల్ లో అతడు వ్యాఖ్యానించాడు. టీమ్ ఇండియా బాగా ఆడుతోంది. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగం అద్భుతంగా రాణిస్తోంది. బౌలింగ్ దళంతోనే కాస్త ఇబ్బంది ఎదురవుతోంది. ఒకరిద్దరు బౌలర్లు చక్కగా బౌలింగ్ చేస్తున్నారు. కానీ వారికి ఇతర బౌలర్ల నుంచి సరైన మద్దతు లభించడం లేదని అజింక్య రహానే తెలిపాడు. ఈ సిరీస్‌లో టీమిండియా బౌలర్లు... పరుగులు చేయకుండా ఇంగ్లాండ్ బ్యాటర్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక ఇన్నింగ్స్‌లోనే ఏకంగా 669 పరుగులు చేశారు. ఒకవేళ ఈ మ్యాచ్.. రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆదుకోకపోయి ఉంటే.. టీమ్ ఇండియా ఓటమిపాలై ఉండేది. నితీశ్ కుమార్ రెడ్డి , ఆకాశ్ దీప్ గాయాల పాలవడంతో మాంచెస్టర్ టెస్ట్‌లో టీమిండియా బౌలింగ్ రిజర్వ్ బలహీనంగా మారింది. లార్డ్స్ టెస్ట్‌లో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ బంతితో ఆకట్టుకున్నాడు. అలాగే బర్మింగ్హామ్ టెస్ట్‌లో రాణించిన ఆకాశ్ దీప్ రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 10 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఒక్కో టెస్ట్‌లో ఒక్కో ఆటగాడు రాణించడం కాకుండా ఐదో టెస్ట్‌లో టీమిండియా బౌలర్లు సమష్టిగా రాణిస్తేనే విజయావకాశాలు ఉంటాయని రహానే అన్నాడు.

## గిల్ తానేమిటో నిరూపించుకున్నాడు



టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ సిరీస్‌లో తానేమిటో నిరూపించుకున్నాడని మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. లార్డ్స్ టెస్ట్‌లో విఫలం కాగానే గిల్‌ను చాలామంది విమర్శించారు. అతడి బ్యాటింగ్ టెక్నిక్ మీద సందేహాలు వెలిబుచ్చారు. కానీ అతడు మాంచెస్టర్ టెస్టో తన ఇన్నింగ్స్ ద్వారా వాటన్నింటినీ పటాపంచలు చేశాడని అశ్విన్ కొనియాడాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో అశ్విన్ మాట్లాడుతూ మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టులో రాణించిన గిల్.. మరోసారి తానేంటో నిరూపించుకున్నాడన్నాడు. గిల్ తన తప్పుల నుంచి నేర్చుకుంటాడనే విషయాన్ని అద్భుతమైన సెంచరీ చేసి రుజువు చేశాడు. అతడు తన టెక్నిక్ మీద కసరత్తు చేశాడు. కానీ అతడు కెప్టెన్‌గా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేదు. వాషింగ్టన్ సుందర్‌ను ఆలస్యంగా బౌలింగ్‌కు తీసుకురావడం చాలా పెద్ద తప్పిదం. కానీ ఇలాంటివి జరుగుతుంటాయి. గిల్ ఇంకా యువకెప్టెనే కాబట్టి.. అతడు తన తప్పుల నుంచే నేర్చుకుంటాడు. అయితే అతడు చాలా త్వరగా నేర్చుకుంటాడని నేను ఆశిస్తున్నా అని అశ్విన్ అన్నాడు.

బ్యాటింగ్‌లో గిల్ విజయాల గురించి కూడా అశ్విన్ మాట్లాడాడు. శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గా అద్భుతంగా రాణిస్తున్నాడు. బర్మింగ్హామ్, హెడింగ్లీలో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. లార్డ్స్‌లో టీమ్ ఇండియా టెస్ట్ మ్యాచ్ ఓడిపోగానే చాలామంది గిల్ బ్యాటింగ్‌పై విమర్శలు చేశారు. కానీ అతడు వాటిని పట్టించుకోకుండా తిరిగి పుంజుకున్నాడని అశ్విన్ విశ్లేషించాడు.

అలాగే రవిచంద్రన్ అశ్విన్ టీమ్ ఇండియా టెస్ట్ కెప్టెన్ శుభ్మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్ కు ఓ సలహా ఇచ్చాడు. దయచేసి ఇప్పటికైనా బౌలింగ్ విషయంలో సరైన నిర్ణయం తీసుకోండి.. ఎందుకంటే టెస్ట్ మ్యాచ్‌లను కేవలం బ్యాటింగ్ బలం ద్వారా గెలవలేం. అయితే గియితే డ్రా మాత్రం చేసుకోవచ్చు. వికెట్లు తీయగల నేర్పున్న బౌలర్లు జట్టులో ఉంటేనే టెస్ట్ మ్యాచ్‌లను గెలవగలమని రవిచంద్రన్ అశ్విన్ స్పష్టం చేశాడు.

## పిచ్ క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం



టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేవలం ఇక్కడ నువ్వు మైదాన సిబ్బందిలో ఒకరివి మాత్రమే.. టీమ్ ఇండియాకు నువ్వేం చెప్పక్కర్లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియడం లేదు.

టెండూల్కర్ – అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జులై 31 నుంచి చివరిదైన అయిదో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. లండన్లోని ఓవల్ స్టేడియం వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ట్రెయినింగ్ సెషన్లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని గంభీర్‌తో ఏదో మాట్లాడాడు. ముందుగా వారిద్దరూ శాంతంగానే మాట్లాడుకున్నారు. అంతలోనే పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాటామాటా పెరగడంతో.. భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్‌ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయాడు. అయినప్పటికీ.. వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఐదు మ్యాచ్ల సిరీస్‌లో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా.. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. చివరి టెస్టులో విజయం సాధించి.. సిరీస్ ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## బీసీసీఐ కార్యాలయంలో ఐపీఎల్ జెర్సీలు చోరీ



బీసీసీఐ కార్యాలయంలో దొంగలు పడ్డారు. అయితే దొంగలు కేవలం ఐపీఎల్ జెర్సీలు మాత్రమే చోరీ చేయటం గమనార్హం. ముంబయి వాంఖడే స్టేడియంలోని బీసీసీఐ కార్యాలయం నుంచి 6.5 లక్షల రూపాయల విలువైన ఐపీఎల్ –2025 జెర్సీలు చోరీకి గురయ్యాయి. ఈ దొంగతనం జూన్ 13న జరిగిన ప్పటికీ ఆలస్యంగా వెలుగు చూసింది. స్టోర్‌రూంలో స్టాక్ మిస్సయినట్లుగా ఆడిట్‌లో తేలడంతో ఈ చోరీ ఉదంతం బయటకు వచ్చింది. బీసీసీఐ అధికారులు సీసీ టీవీ ఫుటేజ్లను పరిశీలించగా, ఆ సెక్యూరిటీ గార్డు జెర్సీలను ఒక పెట్టెలో పెట్టుకొని వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆ జెర్సీలను తాను కొరియర్ ద్వారా ఆన్‌లైన్ డీలరుకు పంపినట్లు నిందితుడు తెలిపాడు. అయితే ఎంత మొత్తానికి అమ్మింది ఇంకా తెలియాల్సి ఉంది. నిందితుడైన సెక్యూరిటీ గార్డు ఫరూఖ్ అస్లాం ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. అతడు దాదాపు 261 జెర్సీలను దొంగిలించినట్లు తెలుస్తోంది. ఒక్కోదాని ఖరీదు సుమారు 2,500 రూపాయలు ఉంటుందని అంచనా.

ఆన్‌లైన్ జూదానికి బానిసైన సెక్యూరిటీగార్డు ఈ చోరీకి పాల్పడ్డాడని పోలీసుల విచారణలో తేలింది. అయితే జెర్సీలు వేరు వేరు జట్లకు చెందినవి అయినప్పటికీ, అవి ఆటగాళ్ల కోసమా.. లేక అభిమానుల కోసమా అనేది కచ్చితంగా తెలియదు. ఆ సెక్యూరిటీ గార్డు తాను దొంగిలించిన జెర్సీలను హర్యానాకు చెందిన ఆన్‌లైన్ డీలర్‌కు విక్రయించాడు. ఈ డీల్ కోసం నిందితుడు.. అస్లాం ఖాన్‌ను సోషల్ మీడియా ద్వారా సంప్రదించాడు.

సెక్యూరిటీ గార్డు నుంచి జెర్సీలను కొనుగోలు చేసిన డీలర్‌ను విచారణ కోసం పోలీసులు హర్యానా నుంచి పిలిపించారు. అయితే జెర్సీలు దొంగిలించిన విషయం తనకు తెలియదని పోలీసుల విచారణలో డీలర్ తెలిపాడు. కార్యాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల కారణంగా, స్టాక్ క్లియరెన్స్‌లో భాగంగా జెర్సీలు అమ్మకానికి ఉన్నాయని గార్డు తనకు చెప్పినట్లుగా విచారణలో వాపోయాడు.

చోరీకి గురైన వాటిలో 50 జెర్సీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీలర్ నుంచి నేరుగా తన బ్యాంకు ఖాతాకు డబ్బులు వచ్చాయని నిందితుడు తెలిపాడు. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో ఆ మొత్తాన్నీ పోగొట్టుకున్నానని అతడు తెలిపాడు. దీంతో ఆ సెక్యూరిటీ గార్డు బ్యాంక్ ఖాతాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. జెర్సీలు మిస్సయిన విషయమై జులై 17న బీసీసీఐ అధికారులు మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఫిట్నెస్ ఫ్రీక్.. శావమ్

ఫిట్‌నెస్ ఫ్రీక్ సమంత డెడ్‌హ్యాంగ్ ఛాలెంజ్‌ను తీసుకున్నారు. బలంగా ఉండటమంటే ఇదీ.. -అంటూ శామ్ ట్రైనర్ ఓ వీడియోను పంచుకున్నారు. 90 సెకన్లపాటు డెడ్‌హ్యాంగ్ పొజిషన్‌లో సమంత విజయం సాధించింది. జిమ్‌లో సామ్ 100 కిలోలు ఎత్తిన వీడియోలను చూసి.. నిన్ను స్ఫూర్తిగా తీసుకుంటున్నామంటూ మెసేజ్‌లు పెట్టే ఫాలోవర్స్ సమంతకు లెక్కలేనంత మంది. 'టేక్20 హెల్త్' అనే పాడ్‌కాస్ట్ సిరీస్‌లో సమంత ఎప్పుడూ తన ఫిట్నెస్, ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను పంచుకుంటుంటారు. తాజాగా సమంత స్వీకరించిన ఛాలెంజ్‌ను ట్రైనర్ వీడియోగా వదులుతూ.. "మీరు ఎలా కనిపిస్తున్నారు అనేది విషయం కాదు. వారసత్వమూ ముఖ్యం కాదు. సెల్ఫీలు పంచుకోవడం పెద్ద ప్రాధాన్యం కాదు. ఎవరూ చూడనప్పుడు మీరు ఎంత బలంగా ఉన్నారనేది ముఖ్యం" అని వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఇది చూసిన వారంతా సామ్ సో స్ట్రాంగ్ అని కామెంట్స్ చేస్తున్నారు.



## నైసాను చూస్తుంటే గర్వంగా ఉంది



ఇంటర్నేషనల్ హాస్పిటాలిటీలో బీబీఏ పూర్తి చేసిన కుమార్తె నైసాను చూసుకుని మురిసిపోయారు అజయ్ దేవగణ్ దంపతులు. తన కుమార్తెను చూస్తుంటే గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు అజయ్ దేవగణ్, కాజోల్. నైసా గ్రాడ్యుయేషన్ డే వేడుకకు హాజరై ఓ వీడియోను షేర్ చేస్తూ.. "చాలా ప్రత్యేకమైన సందర్భం. గర్వంగా ఉంది. ఎమోషనల్' అని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్‌లోని విశ్వవిద్యాలయంనుంచి ఇంటర్నేషనల్ హాస్పిటాలిటీలో బీబీఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) డిగ్రీ పట్టా పొందింది నైసా. 22 ఏళ్ల నైసా సినిమా ఇండస్ట్రీలోకి వచ్చే అవకాశాలున్నాయంటూ ఇటీవల జరిగిన ప్రచారాన్ని కాజోల్ ఖండించారు. నైసా చదువులో చురుకు. ఆటలూ ఇష్టమే. ఖాళీ సమయంలో విహార యాత్రలకు వెళ్తుంటుందని అన్నారు. అజయ్ దేవగణ్ సినిమాల విషయానికొస్తే.. ఆయన హీరోగా నటించిన కామెడీ మూవీ 'సన్నాఫ్ సర్దార్ 2' ఆగస్టు 1న విడుదల కానుంది. కాజోల్ నటించిన లేటెస్ట్ మూవీ 'సర్‌జమీన్' ఓటీటీ 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

## ఓటీటీకి మరో స్పైథ్రిల్లర్



ఓటీటీ ఆడియన్స్‌ని స్పై థ్రిల్లర్లు అలరిస్తున్నాయి. జియో హాట్‌స్టార్ వేదికగా 'సలాకార్: ది లెజెండ్ ఆఫ్ యాన్ ఎక్స్‌ట్రార్డినరీ ఇండియన్ స్పై' సిరీస్ రాబోతోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ఆగస్టు 8నుంచి స్ట్రీమింగ్ కావొచ్చు. హిందీతోపాటు, ఇతర భారత భాషల్లోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ జియో హాట్‌స్టార్ ట్రైలరును విడుదల చేసింది. మౌని రాయ్, నవీన్ కస్తూరియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'సలాకార్'కు ఫరూక్ కబీర్ దర్శకత్వం వహిస్తున్నారు. 'దేశ భద్రత కోసం ధైర్యసాహసాల్ని ప్రదర్శించిన స్పై మాస్టర్ కథ 'సలాకార్' అంటూ జియో హాట్‌స్టార్ పేర్కొంది. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సిరీస్.. ఒక భారతీయ గూఢచారి కథ చుట్టూ తిరుగుతుందని ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 1978-2025 రెండు టైమ్‌లైన్ల నేపథ్యంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇది తాను ఇంతకుముందు అడుగుపెట్టని సరికొత్త జానర్ అని, తనని తాను కొత్తగా నిరూపించుకోవడానికి 'సలాకార్' మరో గొప్ప అవకాశమని మౌనీరాయ్ తెలిపింది. 'వాస్తవ సంఘటనల ఆధారంగా సిరీసును రూపొందించినా సృజనాత్మక కోణంలో భావోద్వేగాలతోపాటు, ప్రపంచంలోని నైతిక విలువలను కూడా ఇందులో చూపించబోతున్నాం. ఈ కథ కేవలం నమ్మకానికి మాత్రమే సంబంధించింది కాదు. దేశం, ప్రజలు, జ్ఞాపకాలు, ఆదర్శాల మిళితం. ఇలాంటి టీంతో పనిచేయడం నిజంగా అద్భుతంగా ఉంది. ఈ సిరీస్ మేకింగ్‌లో జియో హాట్‌స్టార్ పూర్తి స్వేచ్ఛనిచ్చింది" అని దర్శకుడు ఫరూక్ కబీర్ పేర్కొన్నారు.

## ఆ హౌస్‌లోకి వెళ్లడం లేదు



త్వరలో ప్రారంభం కానున్న బిగ్‌బాస్ -19 (హిందీ)ని సల్మాన్ ఖాన్ హోస్ట్ చేయనున్నాడు. ఈ షోలో కంటెస్టెంట్‌గా మల్లికా శెరావత్ కనిపించే అవకాశం ఉందన్న టాక్ బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తోంది. దీనిపై స్పందించిన మల్లిక 'తాను బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్లడం లేదంటూ' ప్రచారాన్ని ఖండించారు. సోషల్ మీడియాలో ఓ పోస్టు పెడుతూ.. కొన్ని రోజుల క్రితమే హిందీ బిగ్‌బాస్ 19వ సీజన్ ప్రకటన వెలువడింది. కార్యక్రమం ఐదు నెలలపాటు కొనసాగనుందని సమాచారం. తొలి మూడు నెలలు సల్మాన్ హోస్ట్‌కాగా, ఆ బాధ్యతలను తర్వాత అనిల్ కపూర్, కరణ్ జోహార్, ఫరాన్ ఖాన్లలో ఎవరో ఒకరు తీసుకునే అవకాశం ఉందని టాక్. క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మ, సింగర్, 'ఇండియన్ ఐడల్ 5' విన్నర్ శ్రీరామచంద్ర, బాలీవుడ్ నటులు రామ్‌కపూర్, ఖుషి దుబే, గౌరవ్‌ఖన్నా తదితరులు పాల్గొంటారని తెలిసింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఓటీటీ 'జియో సినిమా'లో ఆగస్టు 30నుంచి స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలున్నాయి. ముందుగా ఓటీటీలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమం కొన్ని గంటల తర్వాత కలర్స్ టీవీలో టెలికాస్ట్ కానుంది.

## క్రికెటర్ నెత్తిన కిరీటం!



దేశాలతో సంబంధం లేకుండా డేవిడ్ వార్నర్‌కు ప్రత్యేకమైన క్రికెట్ ఫ్యాన్ మెయిల్ ఉంది. అదేస్థాయిలో తెలుగు సినిమా పాటలకు తనదైన స్టైల్లో డ్యాన్స్ వేస్తూ సినిమా ఫ్యాన్‌మెయిల్‌ను సంపాదించుకున్నాడు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు అప్పట్లో ఎంత వైరల్ అయ్యాయో తెలిసిందే. అలాంటి వార్నర్‌కు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై దశాబ్దం పూర్తైన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్కును మరోసారి పంచుకుంటూ.. 'కిరీటంతో బావున్నానా? లేకుండా బావున్నానా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి స్పందిస్తూ.. 'మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. కిరీటాన్ని నేను పంపుతున్నాను" అని ఫన్నీ ఆన్సర్ ఇచ్చారు. 'ఎదురు చూస్తుంటా'నంటూ డేవిడ్ వార్నర్ మళ్లీ ఆన్సర్ చేయడంతో.. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని బాహుబలి టీమ్ కామెంట్ పెట్టింది. 'ఓకే' అంటూ వార్నర్ థంబ్ పెట్టాడు.. ఎక్కడా తగ్గకుండా. రెండు భాగాలుగా అలరించిన బాహుబలి.. 'బాహుబలి: ది ఎపిక్' పేరిట ఒకే పార్టుగా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది.

## జోష్‌మీదున్న పవన్

పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం ఎదురు చూస్తున్నారు. పవన్ -హరీష్ కాంబోలో తెరకెక్కుతోన్న సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణ సంస్థ షేర్ చేస్తూ క్లైమాక్స్ పూర్తైనట్టు పేర్కొనడంతో.. ఫ్యాన్స్‌లో ఉత్సాహం కనిపిస్తోంది. పవన్ కల్యాణ్ అంకిత భావంతో షూటింగులో పాల్గొన్నారంటూ నిర్మాణసంస్థ కృతజ్ఞతలు కూడా చెప్పింది. "ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది.నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తైంది.పవన్ ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌లో పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడే స్వభావానికి నిదర్శనం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ -హరీశ్ కాంబోలో రానున్న చిత్రం కావడంతో సినీప్రియులు ఎన్నో అంచనాలతో ఉన్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు.విడుదల తేదీ ప్రకటించాల్సి ఉంది.



## ఆ ఇద్దరే హీరోయిన్లు

చిరంజీవి -వశిష్ఠ కాంబోలో రానున్న సోషియో ఫాంటసీ 'విశ్వంభర'. ఇటీవల విడుదలైన టీజర్ అవతార్‌కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై దర్శకుడు క్లారిటీ ఇచ్చాడు. "టీజర్‌లో కనిపించిన కొండలు, పాప కాస్ట్యూం చూసి అవతార్ కాపీ అని ట్రోల్ చేస్తున్నారు. కానీ, ఆ కొండలను అవతార్ కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చదివి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను. అవతార్ కాపీ కొట్టి కాదు. చందమామ కథలు కాపీ కొట్టానంటే ఆనందించేవాడిని. చందమామ కథల్లో జ్వాలాదీపం అనే సిరీస్ ఉంటుంది. అందులో ఉన్నవే అవతార్‌లో చూపించారని భావించాలి" అని పేర్కొన్నారు. "ఇందులో ఐదుగురు హీరోయిన్స్ ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. మెయిన్ హీరోయిన్ త్రిష,సెకండ్ లీడ్ ఆషిక. వాళ్లిద్దరే హీరోయిన్లు" అంటూ సమాధానమిచ్చారు దర్శకుడు వశిష్ట.

